ప్రజాప్రశ్న
Connect us - @prajaprashna

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 183, పేజీలు - 08
శుక్రవారం, సెప్టెంబర్ 29, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA


# గంగమ్మ ఒడికి గణపతి



- ఖైరతాబాద్ మహా గణేషుడి నిమజ్జనం పూర్తి
- గంగమ్మ ఒడికి చేరుకున్న గణనాథుడు
- పులకించిపోయిన భక్తజన సందోహం
- రికార్డు ధర పలికిన బాలాపూర్ లడ్డూ
- బాలాపూర్ రికార్డు బ్రేక్ చేసిన రిచ్మండ్ విల్లా లడ్డు



ఖైరతాబాద్ మహా గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. ఈ ఏడాది దశ మహా విద్యా గణపతిగా తొమ్మిది రోజులు ఘనంగా పూజలు అందుకున్న గణేషుడు తల్లి ఒడికి చేరుకున్నాడు. సరిగ్గా 1.30 గంటలకు నిమజ్జనం పూర్తయింది. మహా గణపతి నిమజ్జన ప్రక్రియను వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాలు గణపతి బప్పా మోరియా నినాదాలతో హోరెత్తిపోయాయి. మహా గణపతి నిమజ్జనాన్ని చూసి భక్తులు పులకించిపోయారు. ఎన్టీఆర్ మార్గ్ క్రేన్ నంబర్ 4 వద్ద గణనాథుడికి చివరి పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. గణనాథుడికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకు ముందు ఖైరతాబాద్ మహా గణేషుడి శోభాయాత్ర అట్టహాసంగా, కన్నుల పండుగలా సాగింది.

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉదయం 6.30 గంటలకే గణపతి శోభాయాత్ర ప్రారంభించారు. గణపతి శోభాయాత్ర టెలిఫోన్ భవన్, సచివాలయం మీదుగా సాగింది. అనంతరం ఎన్టీఆర్ మార్గ్, ట్యాంక్ బండ్‌కు చేరుకుంది. ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన క్రేన్ నెంబర్ 4 దగ్గర పూజల అనంతరం ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జనం జరిగింది. గతంలో ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం చివర్లో జరిగేది. కానీ ఈసారి మాత్రం ముందుగానే నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జనం పూర్తి చేశారు.హైదరాబాద్ వ్యాప్తంగా గణేష్ శోభాయాత్ర ఘనంగా కొనసాగింది. జీహెచ్ఎంసీ పరిధిలో లక్షకు పైగా విగ్రహాల నిమజ్జనం జరుగుతాయి. హైదరాబాద్ వ్యాప్తంగా వస్తున్న బొజ్జ గణపయ్యలతో ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్డు సందడిగా మారాయి. నిమజ్జనాన్ని తిలకించేందుకు లక్షల సంఖ్యలో భక్తుల తరలివచ్చారు. 'గణపతి బప్పా మోరియా', 'జై బోలో గణేశ్ మహారాజ్' నినాదాలతో ట్యాంక్‌బండ్ పరిసరాలు మార్మోగాయి. ట్యాంక్ బండ్‌పై ఎటు చూసినా జనసంద్రమే ఇసుకేస్తే రాలనంత జనంతో ట్యాంక్ బండ్ పరిసరాలు కిటకిటలాడాయి. ఖైరతాబాద్ గణేశ్ ఎదుట భక్తులతో పాటు పోలీసులు కూడా తీన్మార్ స్టెప్పులకు డ్యాన్స్ వేసి అందరినీ ఆకట్టుకున్నారు.

## లంబోదరుడి లడ్డూ ప్రసాదం దక్కించుకున్న ప్రజాప్రశ్న ఎడిటర్

- భరత్ నగర్ కాలనీలో రూ. 92,116 పలికిన వేలం
- గణేష్ లడ్డూ ప్రసాదం కోసం పోటాపోటీగా వేలం పాడిన భక్తులు

6లో



## బాలాపూర్ లడ్డూ వేలం 27 లక్షలు



తెలంగాణలో ఎంతో ఎంతో ప్రత్యేకత కలిగిన బాలాపూర్ గణేశుడి లడ్డూ ఈ ఏడాది కూడా భారీ ధర పలికింది. హైదరాబాద్ శివారు తుర్కయాంజాల్‌కు చెందిన దాసరి దయానంద్ అనే వ్యక్తి రూ. 27 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈసారి లడ్డూ వేలంలో మొత్తం 36 మంది పాల్గొన్నారు. లడ్డూ వేలానికి ఈ ఏడాదితో 30 ఏళ్లు పూర్తవుతుండగా గతేడాది కంటే ఈసారి 2.40 లక్షల ఎక్కువగా లడ్డూకు ధర పలకడం విశేషం. వేలం అనంతరం దాసరి దయానంద్ గౌడ్ రూ. 27 లక్షలను బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. గతేడాది బాలాపూర్‌కు చెందిన వంగేటి లక్ష్మారెడ్డి 24,60,000 లక్షలకు లడ్డూ దక్కించుకున్నారు. ఈ ఏడాదితో వేలానికి 30 ఏళ్లు పూర్తవుతుండగా 2020లో కరోనా కారణంగా వేలం నిర్వహించలేదు. ఆ ఏడాది లడ్డూనూ సీఎం కేసీఆర్‌కు అందజేశారు.

## కోటి 26 లక్షలు పలికిన రిచ్మండ్ విల్లా లడ్డూ



హైదరాబాద్ గణేష్ ఉత్సవాల్లో ఖైరతాబాద్ ఎంత ఫేమస్సో బాలాపూర్ లడ్డు కూడా అంతే ఫేమస్. ఈ లడ్డూ ప్రతీసారి లక్షల్లో ధర పలుకుతూ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంటుంది. కానీ బాలాపూర్ లడ్డు ధరను కూడా బ్రేక్ చేసి ఏకంగా కోటి 26 లక్షల ధరకు అమ్ముడుపోయింది మరోలడ్డు. అదెక్కడో కాదండోయ్ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీర్తి రిచ్ మండ్ విల్లాలోని వినాయకుడి లడ్డూ ధర రికార్డు స్థాయిలో పలికింది. కోటి 26 లక్షల రూపాయలతో ఓ వ్యక్తి ఈ లడ్డూను వేలంపాటలో సొంతం చేసుకున్నాడు. అలాగే మాదాపూర్ లోని మైహోమ్ భుజాలో కూడా గణపతి లడ్డూ భారీ ధర పలికింది. చిరంజీవి గౌడ్ అనే వ్యక్తి వినాయక లడ్డూ వేలంలో పాల్గొని రూ. 25.50 లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్నాడు.

# షెడ్యూల్ రాక ముందే కొత్త పథకాలు



- కేబినెట్ భేటీలో కేసీఆర్ సంచలనాలు ఖాయమా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అక్టోబరు మొదటి వారంలో శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. మొదటి వారంలో కేంద్ర ఎన్నికల సంఘం పర్యటన ముగిసిన తర్వాత రెండు, మూడు రోజుల్లో షెడ్యూల్ వస్తుంది. మొదటి విడతలోనే తెలంగాణలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఎన్నికలకు సాదాసీదాగా వెళ్లకూడదని మెరుపులాంటి పథకాలు ప్రకటించి వెళ్లాలని కేసీఆర్ అనుకుంటున్నారు. అందులో

6లో

## తెలంగాణ ఎన్నికల కోసం 26 మందితో కేంద్ర కమిటీ

- ఏపీ సోము వీర్రాజు, విష్ణువర్ధన్ రెడ్డికి చోటు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఎన్నికలకు బీజేపీ రెడీ అవుతోంది. ప్రధాని సహా దిగ్గజ నేతల పర్యటనలు వరుసగా సాగనున్నాయి. ఈ క్రమంలో ఎన్నికల కోసం కేంద్ర పార్టీ ఐదు రాష్ట్రాల నుంచి ఇరవై ఆరు మంది ముఖ్య నేతలతో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం 26 మంది నేతలతో కేంద్ర ఎన్నికల కమిటీని బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా గారి ఆదేశాల మేరకు నియమించడం జరిగింది . ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, గోవా, తమిళనాడు రాష్ట్రాల నుంచి ఈ ఎన్నికల కమిటీలో సభ్యులు ఉన్నారు. వీరిలో పలువురు కేంద్ర మంత్రులు కూడా ఉన్నారు. ఆంధ్రప్రేదశ్ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్ . విష్ణువర్ధన్ రెడ్డిలు ఈ కీలక కమిటీలో బాధ్యతలు నిర్వహించడానికి జాతీయ పార్టీ అవకాశం కల్పించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణాదిన ఉన్న

6లో

## మా వాదన వినండి

- సుప్రీంలో ఏపీ ప్రభుత్వం కేవియట్ పిటిషన్

6లో




## సీఎం జగన్‌తో అదానీ భేటీ

- అధికారిక పర్యటన కాదంటున్న ప్రభుత్వ వర్గాలు

6లో



## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మైనంపల్లి

- కండువా కప్పి ఆహ్వానించిన ఖర్గే



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో పార్టీలో చేరారు. మైనంపల్లితో పాటు వేముల వీరేశం, కుంభం అనిల్కుమార్ పార్టీ కండువా కప్పుకున్నారు. మైనంపల్లి కుమారుడు రోహిత్ కూడా వీరితో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో వీరందరికీ ఖర్గే పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఢిల్లీలోని ఖర్గే నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ రావు ఠాక్రే తదితరులు పాల్గొన్నారు. ఇటీవల కేసీఆర్ ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో మల్కాజ్ గిరి

6లో

# యూట్యూబర్ మోదీ

**- తన యూట్యూబ్ ఛానల్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకోవాలన్న ప్రధాని మోదీ**

**- బెల్ ఐకాన్ నొక్కి వీడియోలు చూడాలని సూచన**

**- యూట్యూబ్‌లో ప్రధాని మోదీకి 1.79 కోట్ల సబ్‌స్క్రైబర్లు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మనం రోజూ యూట్యూబ్‌లో ఎన్నో రకాల వీడియోలు చూస్తూ ఉంటాం. అందులో వీడియో ప్రారంభంలో, చివర్లో తమ ఛానల్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకోండి.. పక్కనే ఉన్న బెల్ ఐకాన్‌ను నొక్కండి అంటూ రిక్వెస్ట్‌లు చేస్తూ ఉంటారు. అయితే యూట్యూబ్‌లో ఎంత మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నా ఎంత పెద్ద సెలబ్రిటీ అయినా కొత్తగా మరికొంతమంది సబ్‌స్క్రైబర్లను ఆకర్షించుకునేందుకు ఇలాంటి ప్రయత్నాలన్నీ చేస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు ఇదంతా ఎందుకు అంటారా. మన ప్రధాని నరేంద్ర మోదీ కూడా తన యూట్యూబ్ ఛానల్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకోవాలని ప్రజలను కోరారు. ఛానల్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకుని బెల్ ఐకాన్ నొక్కి తాను పెట్టే వీడియోలను చూడాలని కోరారు.యూట్యూబ్ ఫ్యాన్ ఫెస్ట్ ఇండియా 2023 కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఇందులో దాదాపు 5 వేల మంది కంటెంట్ క్రియేటర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా తాను కూడా ఓ కంటెంట్ క్రియేటర్‌గా ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గత 15 ఏళ్ల నుంచి యూట్యూబ్ ద్వారా దేశానికి, ప్రపంచంతో అనుసంధానం అవుతున్నానని పేర్కొన్నారు. తన యూట్యూబ్ ఛానల్‌లో చాలా వీడియోలు ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యూట్యూబ్ ఛానల్‌కు 1.79 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఈ సందర్భంగా యూట్యూబ్ ఇన్‌ఫ్లూయెన్సర్లు అంతా కలిసి మంచి కంటెంట్‌ను ప్రజలకు అందించాలని.. వారిలో చైతన్యం తీసుకువచ్చి మేల్కొలపాలని సూచించారు. ఈ సందర్భంగా ఓకల్ ఫర్ లోకల్, డిజిటల్ పేమెంట్స్, స్వచ్ఛ భారత్ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం పెంచేలా కృషి చేయాలని యూట్యూబ్ ఇన్‌ఫ్లూయెన్సర్లకు పిలుపునిచ్చారు. దేశంలో శ్రామికులు, చేతివృత్తులు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేసేలా ప్రజల్ని ప్రోత్సహించాలని తెలిపారు.

# గ్రూప్-1 పరీక్షలో అవకతవకలేం జరగలేదు

## - లెక్కల్లో తేడా వచ్చింది అంతే

**- గ్రూప్-1 పరీక్ష ఆరోపణలపై టీఎస్పీఎస్సీ వివరణ**

**- పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగలేదన్న బోర్డు**

**- కేవలం అంకెల్లో మార్పులు వచ్చాయన్న టీఎస్పీఎస్సీ**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో సంచలనంగా మారిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష విషయంలో టీఎస్పీఎస్సీ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ఏడాది జూన్ 11న జరిగిన ప్రిలిమ్స్ పరీక్షలో అవకతవకలు జరిగాయని వస్తున్న ఆరోపణలపై టీఎస్‌పీఎస్సీ తాజాగా వివరణ ఇచ్చింది. పరీక్ష రాసిన అసలు అభ్యర్థుల సంఖ్య కంటే 258 ఓఎమ్మార్ షీట్లు అదనంగా వచ్చాయన్న అనుమానాలపై టీఎస్పీఎస్సీ స్పష్టత ఇచ్చింది. అయితే పరీక్ష రోజు ఆయా జిల్లాల కలెక్టర్లు ఇచ్చిన సమాచారం ఆధారంగానే ప్రకటన ఇచ్చామన్న టీఎస్పీఎస్సీ ఆ తరువాత పూర్తి వివరాలు సేకరించి అసలు సంఖ్యను వెల్లడించినట్టు తెలిపామంది.జూన్ 11 తేదీన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు 2,33,248 మంది హాజరైనట్టు ప్రకటించామని కానీ ఆ తర్వాత ఓఎంఆర్ స్కానింగ్‌లో 2,33,506 పరీక్ష రాసినట్టు తేలిందన్నారు. అయితే పారదర్శకత కోసం అదే విషయాన్ని మీడియాకు వెల్లడించినట్టు పేర్కొంది. కూడా చెప్పాం. గ్రూప్-1 ప్రిలిమ్స్ 33 జిల్లాల్లో 994 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించామని అనేక జిల్లాల్లో లక్షల మంది అభ్యర్థులు పరీక్ష రాశారని టీఎస్పీఎస్సీ తెలిపింది. లక్షల మంది అభ్యర్థులు పరీక్ష రాసినప్పుడు అంకెల్లో స్వల్ప మార్పులు సహజమేనని చెప్పుకొచ్చింది టీఎస్పీఎస్సీ. స్కానింగ్ తర్వాత తుది సంఖ్య ప్రకటించామంది. అయితే పరీక్ష తర్వాత మళ్లీ పేపర్లు కలిపేందుకు అస్సలు ఆస్కారమే లేదని టీఎస్పీఎస్సీ స్పష్టం చేసింది. అంకెల్లో మార్పులు జరిగిన మాట వాస్తవమే కానీ గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగలేదని టీఎస్‌పీఎస్సీ స్పష్టం చేసింది. అయితే పరీక్ష జరిగిన 17 రోజుల తర్వాత అభ్యర్థుల సంఖ్య 258 పెరగడమనేది పలు అనుమానాలకు తావిస్తోందన్న పిటిషనర్ల వాదించగా ఇదే విషయాన్ని హైకోర్టు కూడా ఏకీభవించింది. దీనిపై టీఎస్‌పీఎస్సీ ఈ మేరకు వివరణ ఇచ్చింది.

# ఎన్నికల ప్రచారానికి షెడ్యూల్ రెడీ

## - వచ్చే నెలలో 30 నుంచి 40 సభలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. డిసెంబర్ మొదటి వారంలో ఎన్నికలు ఉంటాయని సమాచారం. దీంతో ప్రధాన పార్టీలు ప్రచారంపై ఫోకస్ పెడుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు విడతల వారిగా పేదలకు అందిస్తూ ప్రజల్లో ఉండేందుకు ప్రయత్నిస్తోంది. ఇక కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తూ బిజీబిజీగా ఉంది. ఇక బీజేపీ ఎన్నికల శంఖారావం పూరించేందుకు సిద్ధంగా ఉంది. ఎన్నికలకు సమయంలో ఎక్కువగా లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచార సభలు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోంది. వచ్చే నెలలో అంటే అక్టోబర్‌లో 30 నుంచి 40 సభలు ఏర్పాటు చేయబోతోంది కమలం పార్టీ. ఆ సభలను పార్టీ అగ్రనేతలు, కేంద్రమంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించబోతోంది. భారీ స్థాయిలో సభలు నిర్వహించి ప్రధాని మోడీ తొమ్మిదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు వివరించాలని ప్రణాళిక వేసుకుంది. అంతేకాదు తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం వల్ల జరిగిన మంచిని వివరించబోతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించబోతోంది. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ వ్యూహరచన చేస్తోంది. తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రచార సభల నిర్వహణకు ప్లాన్ చేస్తోంది. 17లోక్‌సభ స్థానాల్లోనూ సభ పెట్టాలని భావిస్తోంది. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజల మేలు కోసం చేపట్టే కార్యక్రమాలను ఈ సభల ద్వారా వివరించనున్నారు కమలం పార్టీ నేతలు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక ప్రచారంలో మరింత వేగం పెంచాలని కూడా నిర్ణయించినట్టు సమాచారం. ఇప్పటికే ప్రధాని మోడీ తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. అక్టోబర్ 1వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాలో, 3వ తేదీన నిజామాబాద్‌లో పర్యటించనున్నారు ప్రధాని నరేంద్ర మోడీ. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. ప్రధాని పర్యటన సందర్భంగా బహిరంగసభలు కూడా ఏర్పాటు చేసింది తెలంగాణ బీజేపీ. మోడీ సభల ద్వారా ఎన్నికల శంఖారం పూరించి ఆ తర్వాత ప్రచారంలో వేగం పెంచాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ప్రధాని మోడీ తెలంగాణ పర్యటన తర్వాత అక్టోబర్ 6న బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణ పర్యటించబోతున్నారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పాల్గొంటారు జేపీ నడ్డా. ఎన్నికల నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహంపై తెలంగాణ బీజేపీ నేతలకు దిశానిర్దేశం చేస్తారు. ఆ తర్వాత అక్టోబర్ 7న తెలంగాణలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సభ ఏర్పాటు చేయబోతున్నారు తెలంగాణ బీజేపీ నేతలు. ఆదిలాబాద్‌లో సభ నిర్వహించే అవకాశాలు ఉన్నాయని బీజేపీ నేతలు చెప్తున్నారు. ఇలా పార్టీ జాతీయ నేతలను తెలంగాణకు ఆహ్వానించి వచ్చే ఎన్నికల ప్రచారంలో భాగస్వాములను చేయనున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని



ముఖ్యమంత్రులు కూడా తెలంగాణ పర్యటించేలా ప్రణాళిక రూపొందిస్తోంది తెలంగాణ బీజేపీ. ప్రధాని మోడీ పర్యటనకు సంబంధించి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అధ్యక్షతన పార్టీ పదాధికారులు, సీనియర్ నేతల సమావేశంలో జరిగింది. తెలంగాణ అభివృద్ధికి మోడీ సర్కార్ ఇప్పటికే వేల కోట్ల నిధులు కేటాయించిందని చెప్పారు రాష్ట్ర బీజేపీ నేతలు. మరిన్ని అభివృద్ధి పనుల కోసం అక్టోబర్ 1న ప్రధాని మోడీ మహబూబ్‌నగర్ రాబోతున్నారని బీజేపీ నేతలు తెలిపారు. అక్టోబర్ 1న మధ్యాహ్నం 12 గంటలకు మహబూబ్‌నగర్‌లో బహిరంగసభ ఉంటుందని తెలిపారు. అలాగే అక్టోబరు 3న మధ్యా హ్నం నిజామాబాద్‌లోని గిరిరాజ్ కాలేజీ గ్రౌండ్‌లో సభ ఉంటుందని ప్రకటించారు.

# ఏపీలో మహిళల పరిస్థితి మరీ దారుణం

**- జగన్ సంక్షేమం ఇదేనా అన్న లోకేష్**



అమరావతి (ప్రశ్న న్యూస్) టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జగన్ సర్కార్‌పై ఘాటుగా విమర్శలు చేశారు. ఏపీలో మహిళల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. ఏపీలో మహిళల పరిస్థితి, పేదరికం వంటి పరిణామాలను చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే ఏపీ నుంచి అత్యధికంగా మహిళల్ని బలవంతంగా వ్యభిచార కూపంలోకి దింపుతున్నట్లు లెక్కలు చూస్తే తెలుస్తోందని ఈ పరిణామాలను చూస్తే ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇలా బలవంతంగా వ్యభిచారంలోకి దింపడం, లైంగిక వేధింపుల కారణంగా కొందరు అమ్మాయిలు చిన్న వయసులోనే గర్భాలు దాలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు విపక్షాల గొంతు నొక్కే పనిలో బిజీగా ఉన్నారని.. అందుకే ఈ దారుణాలేవీ బయటకు రావడం లేదన్నారు. ఈ జగన్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం రాష్ట్రంలోని సోదరీమణులకు భద్రత, గౌరవప్రదమైన జీవితాలను అందించడంలో విఫలమైంది అన్నారు.నారా లోకేష్ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వ్యభిచారం కూపంలోకి వెళుతున్న మహిళల సంఖ్యను ట్వీట్‌లో ప్రస్తావించారు. అలాగే దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 15 ఏళ్ల నుంచి 19 ఏళ్ల మధ్య చిన్న వయసులో గర్భం దాలుస్తున్న అమ్మాయిలకు సంబంధించిన సమాచారాన్ని కూడా పొందుపరిచారు.. 2021-2022కి సంబంధించిన డేటాగా చెబుతున్నారు.

# శోభాయాత్ర లో ఫ్రెండ్లీ పోలీస్ కన్నియాలి

# తిరుమలగిరి ఇన్స్పెక్టర్ శేఖర్

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత “70”ఏళ్లుగా వినాయక నిమజ్జనం చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. హైదరాబాద్ జంటనగరాల్లోతొమ్మిది రోజులపాటు దీప ధూప నైవేద్యాలు సమర్పించి గణేష్ మహరాజ్ కీ జై అంటూబై బై అంటున్న భక్తులు.తెలంగాణ పోలీస్ శాఖపహారా విషయంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మంత్రి మహముద్ అలీ , పశు సంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డిజిపి అంజనా కుమార్ కలిసి సికింద్రాబాద్ బేగంపేట విమానాశ్రయంలోవినాయకుని శోభాయాత్ర ఏరియల్ వ్యూ ను పరివేక్షించారు.ఇక అసలు విషయం ఏమిటంటే నగరంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో లడ్డు వేలం నిర్వహించారు.నగరంలో ఉన్న మండపాల్లో లడ్డు వేలం పాట లక్షల్లో పలుకడం ఆనవాయితీ.కానీ బండ్లగూడజాగిర్ పరిధిలోని కీర్తి రిచ్మండ్ విల్లా కాలనీలో రికార్డు సృష్టించిన వినాయకుడి లడ్డు ధర.వేలం పాటలో కోటి ఇరవై ఆరు లక్షలకు విఘ్నేశ్వరుడు లడ్డు సొంతం చేసుకున్న కీర్తి రిచ్ మండ్ విల్లా అసోసియేషన్.ఇదిలా వుంటే నగరంలో వినాయకుడు శోభాయాత్రని ప్రతి క్షణం దేగా కళ్లతో డ్యూటీ చేస్తున్న తెలంగాణ పోలీసులకు నగరప్రజలు








అభినందించారు. ఈనేపథ్యంలో ఉత్తర మండలంలో ఉన్న తిరుమలగిరి పోలీసులకుఇన్స్పెక్టర్ శేఖర్ తిరుమల గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మండపాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు,సిబ్బంది కి శోభాయాత్ర మొదలైనప్పటి నుంచి వారి గమ్యలకు చేరే వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచనలు చేయడమే కాకుండా, ఏమైనా సమస్యలు తలెత్తుతే ఎప్పై స్థాయి అధికారులకు సమాచారం చేరవేయాలని ఆయన తెలిపారు.

సుమారు తిరుమల గిరి పోలీస్ స్టేషన్ నుంచి డెబ్బై మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం.ఏదేమైనా వినాయక శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరగడమే కాకుండాపలు చోట్ల నృత్యాలు పాటలతో అలరిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు మండప నిర్వాహకులు.మొన్న రాత్రి ఖైరతాబాద్ వినాయకుడు శోభాయాత్ర బయలు దేరి నిన్న మధ్యహ్నంమే వినాయకుడు నిమజ్జనం కావడం నగర పోలీసులు గాలి పీల్చుకున్నారు.

# కేసీఆర్ వల్లే తెలంగాణాలో వైద్య విప్లవం

**- మంత్రి హరీష్ రావు**



వరంగల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు నేడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలలోనూ, మెడికల్ కళాశాలలో నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలలోనూ పాల్గొంటున్నారు . మంత్రి హరీష్ రావు ములుగు జిల్లాలో మెడికల్ కళాశాల, డిగ్రీ కళాశాల,33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు జిల్లా మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన ఆయన తెలంగాణ రాష్ట్రంలో వైద్య విప్లవం సృష్టించింది సీఎం కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. కేసీఆర్ వల్లే ములుగు జిల్లాగా ఏర్పడిందని, కొత్త మెడికల్ కళాశాల సాధ్యమైందని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. కెసిఆర్ లేకుంటే ములుగు జిల్లా వచ్చేదా? మెడికల్ కళాశాల వచ్చేదా? అని ప్రశ్నించిన ఆయన కెసిఆర్ వల్లే ములుగు కు అభివృద్ధి సాధ్యమైందని స్పష్టం చేశారు. ఇక రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మి పథకం అమలు చేయడానికి ములుగు జిల్లానే స్ఫూర్తి అని మంత్రి హరీష్ రావు గుర్తు చేశారు. ములుగు గుత్తూరు తండాలో 12 ఇళ్ళు కాలిపోయిన నాటి ఘటనలను గుర్తు చేసిన మంత్రి హరీష్ రావు బిడ్డకు పెళ్లి చెయ్యలేక ఇబ్బంది పడుతున్న తండ్రికి నాడు కేసీఆర్ అండగా నిలిచారని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత కళ్యాణలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. ఒకప్పుడు ములుగులో వైద్యులు ఉండటం గొప్ప విషయమని, కానీ ఇప్పుడు ములుగులో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తున్నామని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో అత్యధిక డెలివరీలు చేసిన జిల్లాగా ములుగు ద్వితీయ స్థానంలో ఉందన్నారు. 83శాతం డెలివరీలు ములుగు ఆస్పత్రిలో కావటం విశేషమన్నారు. ఎక్కువ డెలివరీలు చేసిన జిల్లాగా మొదటి స్థానంలో నారాయణ ఖేడ్ ఉందన్నారు. ఇది సంతోషదాయకం అన్నారు మంత్రి హరీష్ రావు. ములుగులో ఇప్పుడు 100 మంది డాక్టర్లు ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఎస్టీ రిజర్వేషన్ వల్ల నీట్ లో 2 లక్షలు ర్యాంక్ వచ్చిన వారికి మెడికల్ సీట్ వస్తుందని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

# మిలాద్ ఉన్ నబీ ముబారక్ లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్ లో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరై, సమాజాన్ని శాంతి వైపు నడిపించిన దివ్య చరితుడు మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్ ఉన్ నబీ ని ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్న ముస్లిం సోదరలందరికి మిలాద్ ఉన్ నబీ ముబారక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ అజీమ్, అబ్దుల్ గఫర్, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, షైక్ ముబాషీర్, షైక్ అస్లాం, మొహమ్మద్ మోయిన్, సోహెల్, మొయిస్, అజ్జస్, షైక్ అజర్, యూసఫ్, అజర్, ఫరీద్, అజస్, సమీర్, కరీం, ఇంతియాజ్, మనన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నసంతార్పణ కార్యక్రమం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో గురువారం నాడు శ్రీ సీతారామ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు శ్రీ సీతారామ గణేష్ మండలి సభ్యులు ఈ సందర్భంగా అన్నసంతర్పణ దాతలు అయినటువంటి తిరునగరి నవీన్ కుమార్, దూదేకుల యునాస్ , నాగుల గారి రాజేష్ గౌడ్, మల్కే ప్రవీణ్ కుమార్, వడ్ల సంతోష్, సౌజన్యంతో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు తదుపరి శ్రీ సీతారామ గణేష్ మండలి గణనాథుని దగ్గర ప్రత్యేక పూజలు గ్రామ ప్రజలు భక్తులు నిర్వహించారు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించిన దాతలకు శ్రీ సీతారామ గణేష్ మండలి తరపున గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ గోదావరి వెంకటరాములు,కర్రె నారాయణ, నాగుల గారి దుర్గా గౌడ్, నామాల ఆంజనేయులు, మల్కే శ్రీశైలం, మల్కే బాల మల్లేశా, ఎంబరి శీను,వడ్ల మల్లేశం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపయ్య నిమజ్జనం

**లడ్డు దక్కించుకున్న శివకుమార్ సంతోజు, సాయికుమార్ ముత్తోజు**



కల్వకుర్తి(ప్రశ్న న్యూస్) గత తొమ్మిది రోజులుగా ఘనంగ పూజలందుకున్న గణపయ్య గంగమ్మ ఒడికి చేరుకుంటున్నారు. అత్యంత కొలాహలంగా ఈ నెల18న వినాయక చవితి పండగతో ప్రారంభమైన గణేష్ నవరాత్రులు నిన్నటితో ముగియడంతో నిమజ్జన కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఈ నేపద్యంలో అత్యంత సుందరంగా విధ్యుత్ దీపాలతో అహ్లాధకర వాతావరణంలో ఏర్పాటు చేసిన మండపాలలో కొలువై నవరాత్రుల పూజలు అందుకున్న గణేష్ లు



నిమజ్జనానికి బయదేరు తున్నారు. దీంతో మండపాల వద్ద సందడి నెలకొంది. ఇక నవరాత్రుల అనంతరం నిమజ్జన సమయంలో ముఖ్యమైన ఘట్టం లడ్డు వేలం వేయడం. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు, తిలకుంచే వారితో వినాయక మండపాలు కిటకిట లాడుచున్నాయి. ఈ నేపద్యంలో కల్వకుర్తి పట్టణం లోని తిలక్ నగర్ కాలనీలో జై శ్రీరా యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లడ్డు వేలాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించగా క్యూబ్ స్పేస్ ఇంటీరియర్స్ డిజైనర్స్ శివకుమార్ సంతోజు, సాయికుమార్ ముత్తోజు వేలం పాటలో పాల్గోని రూ.55116 లకు లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా లడ్డు దక్కించుకున్న శివకుమార్, సాయికుమార్ మాట్లాడుతూ తమ సంతోషాన్ని వ్యక్తంచేసారు.ఈ కార్యక్రమాలలో రాజు, రమేష్, రవి, కరుణాకర్, మనోహర్, నాగార్జున్, మనోహర్, భరత్, వెంకటేష్, సంపత్, రాజశేఖర్, సాయ్ కుమార్, వేణు, అజయ్, విజయ్ తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా గణపయ్య నిమజ్జనం





సుల్తాన్ బజార్ (ప్రశ్న న్యూస్) గత తోమ్మిది రోజులుగా కోలాహల వాతావరణంలో వీనస్ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించిన గనేష్ నవరాత్రుల పూజలు ముగించుకొని నిమజ్జనానికి బయలుదేరారు. గత తొమ్మిది రోజులుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పూజలలో భక్తులు పాల్గోని ఎంతో పారవశ్యానికి లోనుకావడం విశేషం. ప్రతి రోజు ఉదయం, సాయత్రం నిర్వహించిన పూజలలో భక్తులు పాల్గోనడమే కాక తీర్థప్రసాధాలను తీసుకొని స్వామి కృపకు పాత్రులైన్నారు. ఈ గణేష్ ఉత్సవాలలో చిన్నపెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఎంతో ఉత్సాహంగా పాల్గోని గణేష్ నవరాత్రులను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు దన్యవాధాలు తెలిపారు. ఇక యాధృచికంగా శాంత్ కుమార్ పుట్టిన రోజు రావడంతో గణేష్ ఉత్సవ సమితి సభ్యులు గణేష్ మండపంలో శాంత్ కుమార్ చే కేక్ కట్ చేయించి అభినందించారు. ఈ కార్యక్రమాలలో శాంత్ కుమార్, వేదేష్, అంబాధాస్, రాజు, అభి, అరుణ్, శివ, చిద్విలాస్, సంజయ్, కులకర్ణి, శర్మాజీ, లడ్డు (మురళీ), అశ్విన్, రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా గణనాథుని నిమజ్జనం



భడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) గణపయ్య గంగమ్మ ఒడిని చేరే అపూర్వ ఘట్టం అత్యంత వైభవోపేతంగా ని ధాతునగర్, జై భారత్ కాలనీలో ఏర్పాటు చేసిన మండపంలో గత తోమ్మిది రోజులుగా భక్తులచే ఘనంగా పూజలందుకున్న గణేషుడు నిమజ్జనానికి



బయలు దేరారు. ఈ నేపద్యంలో కాలనీ ప్రజలు నిమజ్జన కార్యక్రమంలో భాగంగా వినాయక శోభాయాత్రలో పాల్గోని తమ భక్తిని చాటుకున్నారు. ఈనెల18 తేది నుండి నేటి వరకు నిర్వహించిన నవరాత్రులలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గోని గణేష్ నవరాత్రుల మహొత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి గణేష్ ఉత్సవ సమితి తరపున యు. వెంకటయ్య ధన్యవాదాలు తెలిపారు.

# లక్ష రూపాయలకు లడ్డు ను కైవసం చేసుకున్న నాగిల్ల సంతోష్



మేడ్చల్ టౌన్ (ప్రశ్న న్యూస్)మేడ్చల్ పట్టణ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో భజరంగి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డు వేలం పాటలో లక్ష రూపాయలు పలికింది. బుధవారం మేడ్చల్ పట్టణంలోని రాఘవేంద్ర నగర్ లో బజరంగీ యూత్ వినాయక నిమజ్జనం సందర్భంగా తొమ్మిది రోజులపాటు వినాయకుడి చేతిలో పూజలు అందుకున్న లడ్డూనూ వేలంపాటలో మేడ్చల్ పట్టణానికి చెందిన నాగిళ్ళ సంతోష్ రూ. ఒక లక్ష రూపాయలకి కైవసం చేసుకున్నారు. వేలంపాట అనంతరం డప్పు చప్పులతో వినాయకుడి ఊరేగింపు అనంతరం యూత్ సభ్యులు కాలనీవాసులు వినాయకుడిని నిమజ్జనం చేశారు.

# 2023 ఇండియన్ స్వచ్ఛతల లీగ్ ఐఎస్ఎల్ 2.0 కార్యక్రమాన్ని 23వ వార్డులో నిర్వహించారు

**- పరిశుభ్రతను పాటిస్తే ప్రజలు ఆరోగ్యంగా ఉండవచ్చు 23వ వార్డు కౌన్సిలర్ మహేష్**




మేడ్చల్ టౌన్ (ప్రశ్న న్యూస్)స్వచ్ఛత హి సేవా 2023,ఇండియన్ స్వచ్ఛత లీగ్ ఐఎస్ ఎల్ 2.0 లో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ స్థానిక ప్రజలతో స్వచ్ఛ భారత్ ఆరోగ్య భారత్ ప్రతిజ్ఞ చేయించి అనంతరం కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ మన ఇంటిని ఇంటి పరిసరాలను ఏవిదంగా పరిశుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా మేడ్చల్ పట్టణాన్ని,మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి భాధ్యత అని అన్నారు.రోడ్ల పై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని,ఇంట్లో పోగయ్యే చెత్తను తడి చెత్త,పొడి చెత్తగ వేరు చేసి ,డోర్ టూ డోర్ చెత్త సేకరించే మునిసిపల్ వాహనాలకు చెత్తను అందించాలని తెలిపారు.పరిసరాల పరిశుభ్రతను పాటిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ సూచించారు తదుపరి మహిళా మణులతో,మున్సిపల్ మహిళా సిబ్బందితో ముగ్గుల ద్వారా స్వచ్ఛత యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇన్ చార్జ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్,ఆర్ ఓ రాంచందర్,శానిటేషన్ ఇన్స్పెక్టర్ శంకర్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్,మెప్మా సి ఓ నరేష్,వార్డు ఆఫీసర్ పవన్,వార్డు జవాన్ నర్సింగ్ రావు,మెప్మా ఆర్పీలు అనిత,బాలమణి,లోలాక్షి,స్వప్న మేడ్చల్ మున్సిపల్ సిబ్బంది 23వ వార్డు ప్రజలు,మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు

# నాలాలో పడి మహిళ మృతి



తార్నాక (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మెట్టుగూడా డివిజన్ లోని దూద్ బావి కమాన్ దగ్గర నాలాలో మహిళ కొట్టుకుపోయింది. జిహెచ్ఎంసి స్వీపర్ గా పనిచేస్తున్న సుమారు 50 సంవత్సరాల వయసు గల మహిళ పక్కన్న ఉన్న ప్రజలు హెచ్చరించిన కూడా ఆగకుండా కామన్ దాటడానికి ప్రయత్నించి అదే నాళాలో కొట్టుకుపోవడం జరిగింది.

వెంటనే స్పంచించిన స్థానిక ప్రజలు స్థానిక కార్పొరేషన్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కార్పొరేటర్ వెంటనేఎనడిఆర్ ఎఫ్, జిహెచ్ఎంసి వారికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది నాలా వెంబడి వేతకగా నాలా లో కొట్టుకుపోయిన మహిళ శవం బౌద్ద నగర్ అంబర్ నగర్ నాలా లో దొరికింది.

# వైభవంగా బృందావన్ కాలనీ లడ్డూ వేలం



**జవహర్ నగర్, సెప్టెంబర్ 28 (ప్రభుత్వ పీఠం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధి, బృందావన్ కాలనీ వినాయక లడ్డూ వేలం వైభవంగా జరిగింది. స్థానిక దంపతులు గొట్టం శోభా, లక్ష్మీకాంత్ రెడ్డిలు వేలంలో పాల్గొని రూ. 2.40 లక్షల కు లడ్డునూ దక్కించుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వేలంలో ఈ సారి లడ్డూను పొందడం అదృష్టంగా భావిస్తున్నామని, ఆ గణనాయకుని చల్లని చూపులు అందరి పై కురవాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజే కన్స్ట్రక్షన్ అధినేత మేకల అయ్యప్ప, అలాగే జవహర్ నగర్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మేకల భార్గవ్ పాల్గొని వేలం విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ఆనంద్ నగర్ వినాయకుడి లడ్డూ వేలం

**జవహర్ నగర్, సెప్టెంబర్ 28 (ప్రభుత్వ పీఠం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధి ఆనంద్ నగర్ కాలనీ వినాయకుడి లడ్డూ వేలం ఘనంగా జరిగింది. గురువార జరిగిన ఈ వేలంలో రూ.1.11 లక్షల కు హరికృష్ణ రెడ్డి అనే స్థానిక భక్తుడు లడ్డూ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గొడుగు వేణు పాల్గొని హరికృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

# గణనాథుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న బిఆర్ఎస్ నేత కొండల్ ముదిరాజ్

**జవహర్ నగర్, సెప్టెంబర్ 28 (ప్రభుత్వ పీఠం):** వక్రతుండుని కృపకు అందరూ పాత్రులు కావాలని జేఎంసీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ ఆకాంక్షించారు. మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ ఏడీఎంఎస్ షోరూం వినాయక మండపంలో చందు చారి నిర్వహించిన ప్రత్యేక పూజ మరియు అన్నదాన కార్యక్రమం లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని పండాల్ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నేతలు నాగులు ముదిరాజు, మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గణనపయ్య చల్లని చూపులు అందరి పై కురవాలి- రాగిడి లక్ష్మారెడ్డి

జవహర్ నగర్, సెప్టెంబర్ 28 (ప్రభుత్వ పీఠం) :ఉప్పల్ డివిజన్ ఏషియన్ మాల్ ఆవరణలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి వంజరి సంతోష్,వారి మిత్రబృందం నిమజ్జనోత్సవానికి తరలి వెళుతున్న విగ్నేశ్వరులకు స్వాగతం పలికేందుకు ఏర్పాటుచేసిన స్వాగత వేదికలో ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని నిమర్జనానికి విచ్చేస్తున్న గణనాధులకు స్వాగతం పలికారు..అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ల అధ్యక్షులు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, యువజన విభాగం, ఎస్సీ విభాగం, ఎస్టి విభాగం, మహిళా విభాగం, బీసీ విభాగం, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

**- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.శుక్రవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి హిల్స్, ఆదిత్య నగర్,ప్రశాంత్ నగర్, రామ్ నరేష్ నగర్ కాలనీల లో రూ.1.68 కోట్ల అంచనావ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్లు,సెంట్రల్ డివైడర్ నిర్మాణం పనులకు స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి,ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, సీఎం కెసిఆర్ మార్గదర్శకంలో మంత్రి కేటీఆర్ సహకారంతో నియోకజకర్గాన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామిగా తీర్చిదితానని పేర్కొన్నారు. హైదర్ నగర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ సీసీ రోడ్ల సెంట్రల్ డివైడర్ నిర్మాణము పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరమనారు.మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యతలో ఎక్కడ రాజీ పడకూడదని,ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా మిషన్ భగీరథ పైపులు సొంత పనుల కొరకు రవాణా



ధర్పల్లి(ప్రశ్న న్యూస్)నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో మిషన్ భగీరథకు సంబంధించిన పైపులను వ్యవసాయ రైతు భూముల్లో ఉంచి వాటిని పనుల ప్రకారం ఎక్కడికి తీసుకుపోవాలనో వాటిని తీసుకుపోయి దానికి సంబంధించిన ఉద్యోగులే పని చేస్తారని ఇతరులు ఎవరైనా సరే తీసుకపోవద్దని ప్రాజెక్టు మేనేజర్ గణేష్ తెలిపారు. కాలేశ్వరం ప్రాజెక్టు పైపులు తీసుకొచ్చి రైతు భూమిలో ఉంచి పనులు నడిపిస్తున్నాము ఇప్పుడు పనులు ఆగిపోయాయి కాబట్టి వీటి రక్షణ అంతా జిల్లా కలెక్టర్ ఆధీనంలో ఉంటుందని ఆయన అన్నారు.సమాచారం మేరకు మేము ధర్పల్లికి వచ్చి చూస్తే మూడు పైపులు తరలించినట్టు మా విచారణలో తేలింది కావున వారి కొరకు తాండకు వెళ్తే ఆయన ఫోన్ ఎత్తకపోవడం సమాధానం ఇవ్వకపోవడం కలవకపోవడం వల్ల మేము మా పై అధికారులకు తెలిపి వీరిపై తగిన చర్యలు పై అధికారుల సూచనలు మేరకు తీసుకుంటామని ఆయన అన్నారు

# సీఎం సహాయనిధి పేదలకు వరం

**-ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) పేదలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.నియోజకవర్గ పరిధిలోని అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రూ.9.21 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబాలకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనారోగ్యంకు గురై,ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు.వైద్య చికిత్సకి సహకారం అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే గాంధీలకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, కూకట్పల్లి డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు జంగం గౌడ్, దొడ్ల రామకృష్ణ గౌడ్, జిల్లా గణేష్, ఎండి ఇబ్రహీం, కాశీనాథ్ యాదవ్,శ్రీధర్ రెడ్డి, సుధాకర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్పల్లి మండల కేంద్రంలో బిజెపి సమావేశము



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ధర్పల్లి మండల బిజెపి ఇన్చార్జి రాజేశ్వర్, ఫుల్ టైమర్ అనిల్ పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు బలోపేతంగా ఉండాలి పార్టీ అని అధిష్టానం తీసుకున్న నిర్ణయం మేరకు కమిటీలు నిర్వహించారా లేదా నిర్వహిస్తే ఎవరున్నారు వాళ్లు పూర్తిగా పనిచేస్తున్నారా లేకపోతే నిశ్శబ్దంగా ఉన్నారా అసలు ఎందరు ఉన్నారు కార్యక్రమాలు అన్ని నిర్వహిస్తున్నారని ప్రతి విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి బిజెపి మండల అధ్యక్షుడు లోలం గంగారెడ్డి, జనరల్ సెక్రెటరీ మహిపాల్ యాదవ్, ఐటీ సెల్ నవీన్, బీసీ సెల్ కర్క పెద్ద బాల్రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేతరి నారాయణ, దుబ్బాక బిజెపి అధ్యక్షుడు కొట్టాల నరేష్ గౌడ్, సదానంద్ గౌడ్, కూర గంగన్న, సీనియర్ బిజెపి నాయకుడు కోమటి దాసు, యువ మోర్చా మండల అధ్యక్షుడు ప్రవీణ్, బాడిద రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కొత్తగా ఏర్పడిన తండాలకు భవన నిర్మాణానికి నిధులు



ధర్పల్లి(ప్రశ్న న్యూస్)నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల్ గుడి తండాకు 20 లక్షల తో కొత్త గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి భూమి పూజ చేశారు.సీఎం కేసీఆర్ తాండాలను గ్రామపంచాయతీ గా చేసి తాండలలో నివసిస్తున్న వారికి సరైన న్యాయం జరగడం లేదని తాండాలని గ్రామపంచాయతీలుగా చేస్తానని మాట ఇచ్చి కొత్తగా ఏర్పాటు చేశారు తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసుకొని అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు అయితే ఇంతవరకు సొంత భవనాలు లేకపోవడం వల్ల తండాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచ్, ఎంపీటీసీలు బంజారా నాయకులు వెళ్లి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, టిఎస్ఆర్టిసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ కు తెలియజేయగా ఆయన ముఖ్యమంత్రి కి అడిగి అన్ని కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు సొంత భవనానికి నిధులు మంజూరు చేయించారు. గుడి తండా సర్పంచ్ లింబ్యా నాయక్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలందరి అనుమతితో ఇప్పుడు నడుస్తున్న గ్రామపంచాయతీ పక్కనే నిర్మించడానికి నిర్ణయించి ధర్పల్లి ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించరు.ఈ కార్యక్రమంలో దర్పల్లి ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి, సర్పంచ్ లింభ్యా నాయక్, ఉప సర్పంచ్ ఎం జె, టిఆర్ఎస్ ధర్పల్లి మండల జనరల్ సెక్రెటరీ గోపాల్ నాయక్, ధర్పల్లి ఎండిఓ లక్ష్మణ్, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# లంబోదరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**-బిఆర్ఎస్ పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి బండి రమేష్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని మియాపూర్,గచ్చిబౌలి డివిజన్ లలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారుఅనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ప్రమాదాలకు చోటు కల్పించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వినాయక మండప నిర్వాహకులను కోరారు.ఈ కార్యక్రమంలో భక్తులు,కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో భారాస లోకి భారీగా చేరికలు




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )గ్రామాల అభివృద్ధి ఆకాంక్షించి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భారాస పార్టీలో చేరుతున్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెదక్ మండల పరిధిలోని రాజపల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సమక్షంలో భారాస లో చేరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలతోపాటు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి చేస్తున్న కృషిని చూసి పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరి యేసయ్య, సంఘ బాధ్యులు నాగరాజు, నారాయణతో పాటు సుమారు 20 మంది పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ లావణ్య రెడ్డి, వైస్ ఎంపీపీ ఆంజనేయులు, సర్పంచ్ ఎలక్షన్ రెడ్డి, ఉపసర్పంచ్ నవీన్, నాయకులు నారాయణ, లక్ష్మీనారాయణ, అనిల్, యాదగిరి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం. జడ్పీటీసీ



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరమ అని. కోల్చారం మండలం జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్. అన్నారు.గురువారం నాడు వారు విలేకరులతో మాట్లాడుతూ. వరిగుంతం గ్రామానికి చెందిన. చాకలి శేకయ్య. బాధపడుతూ ఉంటే.విషయాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునీత లక్ష్మారెడ్డి తెలియజేయడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి. 60 వేల రూపాయలు చెక్కును. లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ. నర్సాపూర్ నియోజకవర్గ. టికెట్ ఎవరికి వచ్చిన. కష్టపడి పని చేసి గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ చేతగాని దద్దమ్మ

**- అవినీతిపరుడికి సీఎంగా ఉండే అర్హత లేదు**
**- సైకో జగన్ చేతగాని పాలనతో తిరోగమనంలో పడ్డ ఆంధ్ర రాష్ట్రం**
**- నెల్లూరులో వెనక్కి నడిచి వినూత్న నిరసన తెలిపిన టీడీపీ నేతలు**
**- స్కిల్ డెవలప్మెంట్ లో ఎలాంటి అవినీతి జరగలేదని నిర్ధారణ**





నెల్లూరు (ప్రశ్న న్యూస్) మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా నెల్లూరులో నిరసనల ఉద్రిక్తత కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు టీడీపీ నేతలు వినూత్న నిరసన గురువారం చేపట్టారు. నెల్లూరు వీఆర్సీ సెంటర్ నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు భారీగా విచ్చేసిన టీడీపీ శ్రేణులు వెనక్కి నడుస్తూ నిరసన తెలిపారు. సైకో జగన్ చేతగాని పాలనతో ఆంధ్ర రాష్ట్రం తిరోగమనంలో ఉందని నినాదాలు హోరెత్తించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తీవ్రస్థాయిలో సీఎం జగన్‌రెడ్డిపై ధ్వజమెత్తారు. సీఎంగా ఉండే అర్హత జగన్ కి లేదన్నారు. అవినీతిపరుడైన జగన్ మరో నాలుగు నెలల్లో ఇంటికి వెళ్లడం ఖాయమని ఘంటాపథంగా చెప్పారు. టీడీపీ సీనియర్ నేతలతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ని సందర్శించామని, అక్కడ ఎలాంటి అవినీతి కనిపించలేదని చెప్పారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. త్వరలోనే కడిగిన ముత్యంలా చంద్రబాబునాయుడు బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి

**మానవత్వం చాటుకున్న గ్రామ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) చిన్న శంకరంపేట్ మండలంలోని చందాయపేట గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటు నిత్యవసర సరుకులు బియ్యం అందజేసిన గ్రామ సర్పంచ్ బుడ్డస్వర్ణలత భాగ్యరాజ్ మరియు అదే గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన కుటుంబాన్నికి దశదినకర్మకు 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందచేసిన గ్రామ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులుమానవత్వపు చిరునామాగా నిలుస్తున్న యువనేతచేగుంటమండల వ్యాప్తంగా అపన్నహస్తం యువతకు ఆదర్శం-రేపటి ఆశాకిరణం మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో మరణించిన విషయం తెలుసుకొని స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ కుటుంబాన్ని పరామర్శించి తనకు తోచిన సహాయంగా ఇటీవల బోర్ బాయిదగ్గర కరెంట్ షాక్ తో మరణించిన నీరుడు స్వామి దశదినకర్మకు గ్రామప్రజల ఆశీర్వాదంతో ఈరోజు చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందజేసినస్థానిక సర్పంచ్ బుడ్డస్వర్ణలత-భాగ్యరాజ్ .ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# లంబోదరుని ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) వినాయక నవరాత్రులు పురస్కరించుకొని శేరిలింగంపల్లి లోగల



బాపునగర్,గోపినగర్, చందానగర్ వివిధ కాలనీలలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, బాపునగర్ కాలనీ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, ప్రభాకర్, ప్రవీణ్ కుమార్, మహేష్ చారి, కృష్ణ గౌడ్, రాజు, రమేష్, నవీన్ కుమార్ యశ్వంత్, నవీన్ గౌడ్, కార్తీక్, సురేష్, హరీష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బిజెపి నాయకుడు నగరపు శ్యామ్



సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) వాడ వాడల గణేశ పూజలు జరుగా సాగుతున్నాయి సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫలమండి డివిజన్ ఇంద్ర నగర్ కాలనీ గణేష్ నిమజ్జనం వేడుకలలో భాగంగా బిజెపి సీనియర్ నాయకుడు, మహంకాళి జిల్లా కన్వీనర్ నగరపు శ్యామ్ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, ప్రభు గుప్తా, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం ఒక్క బిఆర్ఎస్

# ప్రభుత్వంతోనే సాధ్యం

**- సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో జనరంజకపాలన : వేముల ప్రశాంత్‌రెడ్డి**



**నిజామాబాద్ :** తెలంగాణ ప్రజలకు ఎప్పుడూ అండగా నిలిచేది, వారి శ్రేయస్సు కోరేది ఒక్క కేసీఆర్, గులాబీ జెండా మాత్రమేనని రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఏర్గట్ల మండలం బట్టాపుర్ గ్రామానికి చెందిన రాక్ స్టార్ యూత్ సభ్యులు, బంజారా యూత్ సభ్యులు మంత్రి సమక్షంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో బాల్కొండ నియోజకవర్గాన్ని వేల కోట్లతో అన్ని విధాల అభివృద్ధి చేశానని చెప్పారు. అభివృద్ధి వైపే ఉంటామని యువత నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామం అన్నారు. యువత భాగస్వామ్యం అబివృద్ధికి మరింత బలాన్ని చేకూరుస్తుందని పేర్కొన్నారు. స్వరాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, తెలంగాణ ప్రజల సంక్షేమమే కేసీఆర్ అసలు అజెండా అని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలది ఓట్ల ఆరాటమైతే కేసీఆర్‌ది తెలంగాణ ప్రజల బతుకుదెరువు, అభివృద్ధి ఆరాటమన్నారు. కాంగ్రెస్ ప్రజలను గోస పెట్టే పార్టీ అయితే, బీజేపీ ప్రజలను మోసం చేసే పార్టీ అని దుయ్యబట్టారు. వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పూర్ణానందం,మండల పార్టీ నాయకులు,గ్రామ సర్పంచ్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గణేష్ విగ్రహాల నిమజ్జనాలు

**- కిక్కిరిసిపోయిన ట్యాంక్‌బండ్ పరిసరాలు**

**హైదరాబాద్:** హుస్సేన్‌సాగర్‌లో గణనాథుల నిమజ్జనం కొనసాగుతున్నది. మరికాసేపట్లో ఖైరతాబాద్ మహా గణపతి గంగమ్మ ఒడిలోకి చేరనున్నాడు. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన గణేశ్ శోభాయాత్ర తెలుగుతల్లి ఫ్లైఓవర్ మీదుగా ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నది. ప్రస్తుతం క్రేన్ నంబర్ 4 వద్ద మహాగణపతికి పూజలు కొనసాగుతున్నాయి. కాగా, ట్యాంక్‌బడ్‌లో వినాయక నిమజ్జనం ఏర్పాట్లను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ పరిశీలించారు. జీహెచ్‌ఎంసీ మేయర్ విజయ లక్ష్మితో కలిసి బోట్‌లో తిరుగుతూ నిమజ్జనం ఏర్పాట్లు, క్రేన్లను పరిశీలించారు. అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఉదయం నుంచే ట్యాంక్‌బండ్‌వైపు వినాయక విగ్రహాలు బారులు తీరాయి. దీంతో ఎల్బీ స్టేడియం, అబిడ్స్ వరకు నిమజ్జనం కోసం వచ్చిన వినాయకులు భారీగా నిలిచిపోయారు. ఇక సికింద్రాబాద్ వైపు నుంచి ట్యాంక్‌బండ్‌కు పెద్ద సంఖ్యలో గణనాథులు తరలివచ్చారు. తీరొక్క వినాయక విగ్రహాలు, యువకుల నృత్యాలు, డీజే పాటలు, బ్యాండ్ సౌండ్లతో హైదరాబాద్ వీధులు మారుమ్రోగుతున్నాయి. మరికాసేపట్లో ఖైరతాబాద్ గణనాథుని నిమజ్జనం పూర్తికానుంది. అనంతరం వినాయకుల నిమజ్జనాలు ఊపందుకోనున్నాయి.

## సంక్షేమ పథకాలకు ఆకర్శితులై పార్టీలో చేరికలు

**- సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు : ఎర్రబెల్లి దయాకర్‌రావు**



**వరంగల్:** పెదల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో పాటుపడుతుందని పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. తాజాగా రాయపర్తి మండలం శివరామపురం(ఆర్ అండ్ ఆర్ కాలనీ) కి చెందిన కాంగ్రెస్ నాయకులు చెడుపాక సుమన్, ప్రభాకర్, చిన్న సోమయ్య, సంపత్, సోమిరెడ్డి, యాకయ్య తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా, పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేస్తున్నదని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ ఎమ్మెల్యే చిరుమర్తి పిలుపునిచ్చారు

## వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

**- కాంగ్రెస్ నుంచి వంద కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక**

**నల్లగొండ:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం చిట్యాల మండలం పెద్దకాపర్తికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 100 కుటుంబాలు గుంటోజు యాదగిరి బీఆర్ఎస్ జిల్లా నాయకులు, ముద్దసాని రమణారెడ్డి ఆధ్వర్యంలోఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలను కప్పి



ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం,డంపింగ్ యార్డు, రైతువేదికలను ప్రభుత్వం నిర్మిస్తున్నదని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. ప్రతి పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని పేర్కొన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతుబంధు, రైతుబీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని వివరించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే చిరుమర్తి పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో బత్తుల యాదయ్య, దొడ్డి వెంకన్న, ఓర్సు శంకర్, గుండబోయిన మహేష్, తోటకూర సైదులు, తెల్సూరి లింగయ్య యాదవ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకింది తిరుమలయ్య, కార్యదర్శి తోటగిరి లింగస్వామి, చేకూరి బాబు రావు భవాని వార్డు సభ్యులు, తోటకురి లక్ష్మమ్మ వార్డు సభ్యులు, తెల్సూరి లింగయ్య వార్డు సభ్యులు, సుగుణమ్మ వార్డు సభ్యులు, గుండెపురి చంద్రయ్య వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# తాలిబాన్లతో చైనా చెలిమి కథ



తాలిబాన్ల పాలనలో ఉన్న ఆఫ్ఘనిస్తాన్‌తో దౌత్య సంబంధాల పునరుద్ధరణకు ప్రపంచ దేశాలు ముందుకు రావట్లేదు. ఈ పరిస్థితిలో కమ్యూనిస్టు చైనా.. ఆఫ్ఘనిస్థాన్‌లో తన రాయబారిని నియమించి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఈ నెల 13న కాబూల్‌లో అడుగుపెట్టిన చైనా కొత్త రాయబారి జావో షెంగ్‌కి ఘన స్వాగతం లభించింది. ఆఫ్గనిస్తాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకీ జావో ఈ నియామకాన్ని 'గొప్ప సందేశంతో కూడిన గొప్ప ముందడుగు'గా అభివర్ణించారు. తాలిబాన్ నేతృత్వంలోని ప్రభుత్వంతో సంబంధాలు ఏర్పరచుకుని ముందుకు సాగడానికి ఇతర దేశాలకు స్పష్టమైన సంకేతంగా ఈ కొత్త రాయబారి రాకను ఆఫ్ఘన్ అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా, తాలిబాన్ స్వాధీనం చేసుకున్న తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌కు అధికారికంగా కొత్త రాయబారిని నియమించిన మొదటి దేశంగా చైనా అవతరించింది. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటి నుండి తాలిబాన్ ప్రభుత్వం అంతర్జాతీయ గుర్తింపు కోసం ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో చైనాతో దోస్తీ దానికి కలిసివస్తుందనటంలో సందేహం లేదు. అయితే, ఈ రెండు దేశాల మధ్య మైత్రి సంబంధాలు భారత్‌పై ఎటువంటి ప్రభావం చూపుతుందనేది ఇప్పుడు చర్చనీయాంశంగామారింది. అయితే చైనా.. ఆఫ్ఘనిస్థాన్‌తో చెలిమి చేయడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అనాగరిక పాలన సాగిస్తున్న తాలిబాన్ ప్రభుత్వంతో చైనా స్నేహాన్ని ఏ దేశమూ కోరుకోవట్లేదు. కానీ, ఆఫ్గనిస్తాన్‌తో దోస్తీ వెనక చైనా లెక్కలు వేరే ఉన్నాయి. ఇప్పటికే అనేక రంగాలలో అమెరికాకు పోటీగా నిలిచిన చైనా ..సమీప కాలంలో ప్రపంచంలోనే పూర్తిస్థాయి అగ్రరాజ్యంగా నిలవాలని ఆశపడుతోంది. ఆఫ్ఘనిస్థాన్‌లో అడుగు పెట్టడం కూడా అందులో భాగమే. ఇది చైనా వ్యూహంలో ఒక భాగమని విశ్లేషకులు సైతం అంటున్నారు. అమెరికా తన ఆధిపత్యాన్ని చాటుకున్న ఆఫ్ఘనిస్థాన్‌లో చైనా కూడా అదే పనిచేసేందుకు సిద్ధం అవుతోంది. అలాగే చైనా తన వాణిజ్య లక్ష్యాలను నెరవేర్చుకునేందుకు ఆఫ్ఘనిస్థాన్‌ను వాడుకోవాలనుకుంటోంది. ఆఫ్ఘనిస్థాన్‌లో వైట్ గోల్డ్‌గా పిలిచే లిథియం నిల్వలపై చైనా దృష్టి సారించింది. చైనా.. ఆఫ్ఘనిస్తాన్‌లో ముడి చమురు కోసం వెతకడమే కాకుండా, ఆఫ్ఘనిస్తాన్ ఖనిజ సంపదపై కూడా కన్నేసింది. చైనాను సాదరంగా ఆహ్వానించటం మినహా తాలిబాన్ల ముందు వేరే మార్గం లేదు. చైనాతో ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల లక్షలాది ఉద్యోగాలు ఏర్పడతాయని ఆఫ్ఘనిస్తాన్ ఆశపడుతోంది. చైనాతో స్నేహం వల్ల అంతర్జాతీయ సమాజంలో తమ పరిస్థితి కూడా మారుతుందని తాలిబాన్ భావిస్తోంది. కాగా చైనా- తాలిబాన్ స్నేహం భారతదేశానికి పలు సమస్యలను తెచ్చిపెట్టనున్నదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆఫ్ఘనిస్థాన్ పొరుగు దేశం ఇరాన్‌లోని చబహార్ పోర్టు ద్వారా మధ్య ఆసియా దేశాలతో కనెక్టివిటీని నెలకొల్పేందుకు భారత్ ప్రయత్నిస్తోంది. అయితే ఆఫ్ఘనిస్తాన్‌లో చైనా ఉనికి కారణంగా అంతర్జాతీయ ఉత్తర-దక్షిణ కారిడార్ వంటి భారతదేశ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ప్రభావితం కావచ్చు. తాలిబాన్ అధికారంలోకి రాకముందే ఆఫ్ఘనిస్థాన్‌లో కోట్లాది డాలర్ల విలువైన ప్రాజెక్టులను భారతదేశం ప్రారంభించింది. ఆ ప్రాజెక్టులను భారత్ పూర్తి చేయాలని తాలిబాన్ ప్రభుత్వం కోరుకుంటోంది. అయితే ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్‌లో చైనా ఉనికి భారతదేశ అసంపూర్ణ ప్రాజెక్టులను ప్రభావితం చేసే అవకాశమైతే ఉంది.

## పెరిగిన ధరలు..ద్రవ్యోల్బణం

# కట్టడికి మార్గాలేవీ...



దేశంలో ఆహార పదార్థాల ధరలు మిగతా నిత్యావసరాల ధరలకన్నా అధికంగా పెరుగుతున్నాయి. ఈ ఏడాది జులైలో అన్ని వస్తువుల ద్రవ్యోల్బణం మొత్తంగా 7.44 శాతం ఉంది. ఆహారధాన్యాలు, కాయగూరలు, పాల ఉత్పత్తులు, తదితర ఆహార పదార్థాల ధరల ద్రవ్యోల్బణం విడిగా చూస్తే 11.5 శాతం ఉంది. టమాటా వంటి కొన్నింటి ధరలు అసాధారణంగా పెరిగినందువలన వాటిని అధికంగా సరఫరా చేసేవిధంగా కొన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంది. దాని వలన ఆగస్టులో ఈ ద్రవ్యోల్బణం 10 శాతానికి చేరువలోకి వచ్చింది. మొత్తం ద్రవ్యోల్బణం కూడా 6.83 శాతానికి తగ్గింది. అయినప్పటికీ వినిమయ వస్తువుల ధరల పెరుగుదల, అందునా ఆహార ధరల పెరుగుదల ఇంకా ఒక తీవ్ర సమస్యగానే ఉంది. ఆహార ధరలు ఇలా వేగంగా పెరిగిపోతూ వుండడం అనేది కేవలం భారత దేశ సమస్యగా మాత్రమే లేదు. మూడవ ప్రపంచ దేశాలన్నింటితోబాటు సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో సైతం ఇది సమస్యగానే ఉంది. ప్రపంచవ్యాప్తంగా తలెత్తిన ధోరణి ఇది. మామూలుగా అందరూ దీనికి ఉక్రెయిన్ యుద్ధం కారణం అంటున్నారు. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా కొరత ఏర్పడిన మాట వాస్తవమే. కాని, ఇప్పుడు మనం చూస్తున్న ద్రవ్యోల్బణం యుద్ధం వలన వచ్చిన కొరత కన్నా, కొరత ఏర్పడబోతోందన్న ముందస్తు అంచనా ఫలితంగా వచ్చింది. యుద్ధం వచ్చిన తర్వాత వాస్తవంగా ఆహార ధాన్యాల సరఫరాలో కొరత ఇంకా ఏర్పడక ముందే ప్రపంచంలో ఆహార ధాన్యాల వ్యాపారంలో లాభాల రేటు చాలా దేశాల్లో పెరిగింది. ఇందుకు అనేక దాఖలాలు ఉన్నాయి. దీనిని బట్టి రాబోతున్న ఆహారధా న్యాల కొరతను దృష్టిలో ఉంచుకుని గుత్త వ్యాపార సంస్థలు ముందుగానే వాటి ధరలను పెంచేశారని స్పష్టమవుతోంది. మన దేశంలో కూడా ఇదే జరిగింది. అందుకే చాలామంది 'ద్రవ్యోల్బణం మీద ముందస్తు అంచనాలు' ధరల పెరుగుదలకు దోహదం చేశాయని అంటున్నారు. ఆహారధాన్యాల ధరలను నియంత్రించడానికి రెండు మార్గాలున్నాయి. మొదటిది, ప్రభుత్వం ద్రవ్య విధానాన్ని తగువిధంగా మార్పు చేయడం. ఇందులో వడ్డీ రేట్లను పెంచడం, రుణ లభ్యతను అదుపు చేయడం అనే రెండు చర్యలు ఉంటాయి. పాత రోజుల్లో ఇటువంటి సందర్భాలలో ఆహారధాన్య వ్యాపారులకు మాత్రమే రుణ లభ్యతను అదుపు చేసేవారు. దాని ఫలితంగా వారు ఎక్కువ నిల్వలను ఉంచుకోవడం సాధ్యపడేది కాదు. అప్పుడు ఆహారధాన్యాల ధరలు తగ్గేవి. కాని ప్రస్తుత నయా ఉదారవాద కాలంలో కొన్ని తరగతుల వ్యాపారులకు మాత్రమే నియంత్రణ అమలు చేయడం సాధ్యం కాదు. అందుచేత అందరికీ రుణ లభ్యతను అదుపు చేయాల్సి వుంటుంది. దీని వలన చిన్న, మధ్య తరహా పెట్టుబడిదారులు ఎక్కువగా దెబ్బ తింటారు. అది నిరుద్యోగం మరింత పెరగడానికి దారి తీస్తుంది. దాని వలన ప్రజల కొనుగోలు శక్తి మొత్తం మీద చూసినప్పుడు తగ్గిపోతుంది. అంటే ఆహారధాన్యాలకు డిమాండ్ తగ్గుతుంది. దానివలన ద్రవ్యోల్బణం తగ్గుతుంది. నయా ఉదారవాదం ద్రవ్యోల్బణానికి చూపించే పరిష్కారం ఇదే. రెండో పద్ధతి ఏమిటంటే, ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించడం. అప్పుడు ప్రభుత్వం దగ్గరున్న నిల్వలు బహిరంగ మార్కెట్ లోకి కాకుండా నేరుగా ప్రజలకు చేరుతాయి. అప్పుడు నిల్వలు స్పెక్యులేటర్లకు అందుబాటులోకి లేకుండా పోతాయి. వినియోగదారులు బహిరంగ మార్కెట్ నుండి ప్రజా పంపిణీ వ్యవస్థ వైపు మరలుతారు. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించి ఎక్కువ ఆహారధాన్యాలను ప్రజలకు అందించాలంటే అప్పుడు ప్రభుత్వం ఎఫ్‌సిఐ ద్వారా మరింత ఎక్కువగా ఆహారధాన్యాల సేకరణకు పూనుకోవలసి వస్తుంది. ఈ ఏడాది ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో 5 కోట్ల 21 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించాలని నిర్ణయించింది.

ఈ పని చేస్తే తప్ప ప్రస్తుత ఆహారధాన్యాల ధరల పెరుగుదలను నియంత్రించడం సాధ్యం కాదు. ఎంతో అపఖ్యాతిని ఆర్జించిన నల్ల వ్యవసాయ చట్టాలు ఎంత పనికిమాలినవో ఇప్పుడు బాగా బోధపడుతుంది. రైతులంతా ఉద్యమించి ఆ చట్టాలను రద్దు చేసేవరకూ పోరాడారు గనుక సరిపోయింది. అలా కాకుండా, ఆ చట్టాలే అమలులో ఉండిన్లటైతే మొత్తం దేశంలోని ఆహార ధాన్యాలన్నీ ప్రైవేటు రంగం గుప్పెట్లో ఇరుక్కుపోయి వుండేవి. అప్పుడు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వానికి అసాధ్యం అయివుండేది. రైతుల పోరాటం ఈ దేశాన్ని కాపాడింది. అందువల్లే ప్రజా పంపిణీ వ్యవస్థ ఇంకా బతికి ఉంది!!

## మత్స్యకారులకు భారంగా మారిన చేపల వేట



ఆంధ్రప్రదేశ్‌లో వేలాది కుటుంబాలు సముద్రం మీద ఆధారపడి జీవిస్తున్నాయి. చేపల వేటనే నమ్ముకుని వారు బతుకుతున్నారు. అయితే, మారిన పరిస్థితులలో వారికి బతుకు భారమవుతోంది. సముద్రంలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తగ్గుతున్న ధరలు, పెరుగుతున్న దళారుల ప్రమేయం, వేట ఖర్చులు వారి భవిష్యత్‌ని ఆందోళనలోకి నెట్టి వేస్తున్నాయి. వేట సాగకపోతే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు తప్పటం లేదు. ప్రభుత్వం ఇస్తున్న డీజిల్ ధరలో రాయితీని పెంచడంతోపాటు, సబ్సిడీపై ఇస్తున్న డీజిల్‌ను పెంచాలని మత్స్యకారులు కోరుతున్నారు. కోస్తా తీర ప్రాంతం వ్యాప్తంగా మూడున్నర లక్షల కుటుంబాలు నివసిస్తుండగా, చేపల వేట ద్వారా సుమారు 66 వేల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. 600 వరకూ మెకనైజ్డ్, మూడు వేలకుపైగా మోటరైజ్డ్ బోట్లపై మత్స్యకారులు చేపల వేట సాగిస్తున్నారు. సముద్రంలో ఎటువంటి ఆటంకాలూ లేనప్పుడు వేటకు వెళ్లి వీరంతా కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఏవైనా ప్రతికూల పరిస్థితులు ఉంటే పస్తులు తప్పవు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వాయుగుండాలు, తుపానులు వచ్చినప్పుడు రోజుల తరబడి వేటకు వెళ్లలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. కొన్ని సందర్భాల్లో నెలంతా ఖాళీగానే ఉంటున్నామని, అయినా తమను ఎవరూ ఆదుకోవట్లేదని మత్స్యకారులు వాపోతున్నారు. లీటర్ డీజిల్ ధర రూ.50 ఉన్నప్పుడు ప్రభుత్వం సబ్సిడీపై అందించేది. ప్రస్తుతం డీజిల్ లీటరు రూ.100కి పెరిగినా అప్పటి సబ్సిడీ రూ.9 మాత్రమే నేటికీ అందిస్తోంది. కనీసం రూ.30 అయినా ఇవ్వాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు. మత్స్య సంపద అంతగా లభ్యం కానీ పరిస్థితుల్లో సముద్రంలో సుదూర ప్రాంతం వేటకు వెళ్లాల్సి వస్తోంది. నెలకు నాలుగుసార్లు వేటకు వెళితే మోటరైజ్డ్ బోట్లకు దాదాపు రెండు వేల లీటర్లు డీజిల్ వినియోగం అవుతోంది. ప్రభుత్వం 300 లీటర్లను మాత్రమే సబ్సిడీపై అందిస్తోంది. కనీసం మిగతా 2లో 1,500 లీటర్లయినా సబ్సిడీపై ఇవ్వాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు. మెకనైజ్డ్ బోట్లకు ఇస్తోన్న మూడు వేల లీటర్ల డీజిల్ సబ్సిడీని ఐదు వేల లీటర్లకు పెంచాలని కోరుతున్నారు. గతం కంటే చేపల వేట తగ్గుతూ వస్తోందని మత్స్యకారులు చెబుతున్నారు. రూరల్ తీర ప్రాంతాల్లో హెచరీలతోపాటు రొయ్యల చెరువులు, ప్రాసెసింగ్ యూనిట్లు విపరీతంగా పెరిగాయి. వాటి వ్యర్థాలను సముద్రంలోకి నేరుగా వదిలేస్తున్నారు. దీంతో, మత్స్య సంపదకు తీవ్రంగా నష్టం జరుగుతోందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. దీంతో, మత్స్యకారులకు వేట సరిగా సాగడం లేదు. ఇంధనం, ఐస్‌తో పాటు ఇతర ఖర్చులు రెట్టింపయ్యాయి. చాలా దూరం వేటకు వెళ్లాల్సి వస్తుండడంతో డీజిల్ వినియోగం బాగా పెరిగిపోయింది. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు ప్రతికూల పరిస్థితుల్లో వేట చేయలేక అవస్థలు పడుతున్నామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని మత్స్య కార్మికులు కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సబ్సిడీని పెంచాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## అమెరికాలో షాపింగ్

# స్టోర్లపై మెరుపు దాడి

**వాషింగ్టన్ :** ఫ్లాష్ మాబ్ తరహాలో దూసుకొచ్చిన కొందరు యువకులు అనేక స్టోర్లను లూటీ చేసిన ఘటన అమెరికాలో సంచలనం రేపింది.



ఫిలడెల్ఫియాలోని యాపిల్, ఫుట్‌లాకర్, లులూలెమన్‌లతోపాటు అనేక స్టోర్లపైనా దాడులు చేసి అంతా దోచుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. పలువురిని అరెస్టు చేశారు. అమెరికాలోని ఫిలడెల్ఫియా నగరంలో వందల మంది యువకులు ఒకేసారి దోపిడీకి తెగబడటం కలకలం రేపింది.

మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో దాదాపు వంద మంది యువతీ యువకులు మాస్కులు, హుడీలు ధరించి సిటీ సెంటర్లోని అనేక స్టోర్లపై దోపిడీకి తెగబడ్డారు. ఫ్లాఫ్ మాబ్ తరహాలో వచ్చిన మూక.. స్టోర్లన్నీ లూటీ చేశారు. అడ్డుకున్న సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేసి పారిపోయారు. ఈ క్రమంలో ఓ యాపిల్ స్టోర్‌లోకి ప్రవేశించి.. ఐఫోన్లు, ఐపాడ్‌లతోపాటు ఇతర వస్తువులన్నింటినీ దోచుకుంటున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఫిలడెల్ఫియాలో సంచలనం రేపిన ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇప్పటి వరకు దాదాపు 20 మందిని అరెస్టు చేశారు. వీరిలో కొంతమంది నుంచి ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అయితే, వీరంతా సోషల్ మీడియాలో సమన్వయంతోనే ఈ దోపిడీకి పన్నాగం పన్నినట్లు కనిపిస్తోందని నగర ఇంఛార్జ్ కమిషనర్ జాన్ స్టాన్‌ఫర్డ్ పేర్కొన్నారు. నగరం మొత్తం కార్లలో తిరుగుతూ దుకాణాల్లోకి చొరబడ్డారని పేర్కొన్నారు.

# లంబోదరుడి లడ్డూ ప్రసాదం దక్కించుకున్న ప్రజాప్రశ్న ఎడిటర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లోని భరత్ నగర్ కాలనీలో లంబోదరుడి లడ్డూను రూ.92 వేల 116 ధర పలికింది. ఈ మేరకు ప్రజా ప్రశ్న దినపత్రిక ఎడిటర్ వెంపటి విజయ్ కుమార్ తండ్రి వెంపటి బుచ్చయ్య గణేష్ లడ్డూ ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు. వినాయకుడికృప కాలనీ వాసులందరి మీద ఉండాలని కోరుకుంటున్నట్లు బుచ్చయ్య తెలిపారు. లంబోదరుడి లడ్డూ ప్రసాదాన్ని బంధుమిత్రులకు, కాలనీ వాసులందరికీ పంచనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలందరికీ మంచి ఆరోగ్యంతో పాటు బుద్ధిని ప్రసాదించాలని, బస్తీ వాసులందరూ క్షేమంగా ఉండాలని ఆ వినాయకుడ్ని ప్రార్థించినట్లు వివరించారు. కాలనీ వాసులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఇందుకు విఘ్నేశ్వరుడి కరుణ, కృప ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజా ప్రశ్న దినపత్రిక ఎడిటర్ వెంపటి విజయ్ కుమార్ గణపయ్య నిమజ్జనంలో పాల్గొన్నారు. భరత్ నగర్ లోని గణేష్ లడ్డూను ప్రసాదంలా కాలనీవాసులకు, బంధుమిత్రులకు పంపిణీ చేస్తామన్నారు. అందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ మహాగణపతిని వేడుకున్నట్లు వెంపటి విజయ్ కుమార్ తెలిపారు.

# మా వాదన వినండి

న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్) చట్ట విరుద్ధంగా తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే అరెస్ట్ చేశారని అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 17ఏ తనకు వర్తిస్తుందని చంద్రబాబు దాఖలు చేసుకున్న పిటిషన్‌పై వచ్చే నెల మూడో తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. అయితే తాజాగా ఏపీ ప్రభుత్వం కూడా కేవియట్ దాఖలు చేసింది. చంద్రబాబు పిటిషన్‌పై తీర్పు ఇచ్చే ముందు తమ వాదన కూడా వినాలని కోరింది.

### కేవియట్ పిటిషన్ అంటే.?

కేవియట్ పిటిషన్ అంటే సెక్షన్ 148ఏ సివిల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం పైన కోర్టులో అంటే ఏ కోర్టులో అయితే గెలుస్తారో ఆ పైన ఉండే కోర్టులో కేవియట్ పిటిషన్ వేస్తుంటారు. కేవియట్ అంటే కేసు వేసిన వారు అవతల పార్టీ వారికి నోటీసు ఇచ్చి కోర్టు ముందు హాజరు కావాల్సి ఉంటుంది. అప్పుడు ఆ కోర్టు ఆ కేసు ఏంటనేది వింటుంది. తదనుగుణంగా విచారణ చేసి ఇవ్వాల్సిన మధ్యంతర ఉత్తర్వులు ఇస్తుంది. కేవియట్ పిటిషన్ లైఫ్ 3 నెలలు ఉంటుంది. ఇలా కేవియట్ పిటిషన్‌ను ఉపయోగించుకోవచ్చని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు.

### మూడో తేదీన చంద్రాబాబు పిటిషన్ విచారణ

సుప్రీంకోర్టులో చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్లు మొదటగా ద్విసభ్య ధర్మాసనానికి వెళ్లగా నాట్ బిఫోర్ మీ అంటూ న్యాయమూర్తి భట్టి ప్రకటించారు. దీంతో చంద్రబాబు తరలు లాయర్ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ దగ్గర మెన్షన్ చేశారు. ఆయన పిటీషన్ ను పరిగణలోకి తీసుకుంటూ చంద్రబాబు తరపు లాయర్ల వాదనలు విన్నారు. క్వాష్ పిటీషన్ కొట్టివేయాలని చంద్రబాబుపై నమోదైన కేసులను కొట్టివేయాలని వాదించారు. చంద్రబాబు తరపు లాయర్ల వాదనలు విన్న చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ కేసును మరో బెంచ్ కు బదిలీ చేస్తున్నానని అక్టోబర్ 3వ తేదీన ఆ బెంచ్ వాదనలు వింటుందని తీర్పు ఇచ్చారు. దీంతో చంద్రబాబు కేసు వాయిదా పడినట్లు అయ్యింది. సుప్రీంకోర్టులో తర్వాత వర్కింగ్ డే ఆ రోజే. అప్పటి వరకూ సుప్రీంకోర్టుకు సెలవులుఉన్నాయి.

### ఇప్పటికే సీఐడీ వాదనలు వింటామన్న సీజేఐ

చీఫ్ జస్టిస్ బెంచ్ ముందు మెన్షన్ చేసిన సమయంలో సీఐడీ తరపు లాయర్ రంజిత్ కుమార్ ఇప్పుడు వాదనలు వింటున్నారా అని సీజేఐని ప్రశ్నించారు. ఆ సమయంలో మీ వాదనలు కూడా వింటామని సీజేఐ చెప్పారు. ఇప్పుడు ప్రభుత్వం కూడా కేవియట్ దాఖలు చేసి తమ వాదనలు కూడా వినాలని కోరడంతో మూడో తేదీన సుదీర్ఘంగా వాదనలు సాగే అవకాశాలు ఉన్నాయి.

# సీఎం జగన్‌తో అదానీ భేటీ

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రముఖ పారిశ్రామిక వేత్త, అదానీ గ్రూపు సంస్థల చైర్మన్ గౌతం అదానీ కలిశారు. ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ఆయన నేరుగా తాడేపల్లిలోని సీఎం జగన్ క్యాంప్ ఆఫీసుకు వెళ్లారు. గతంలోనూ పలుమార్లు గౌతం అదానీ తాడేపల్లిలో సీఎం జగన్ ను కలిశారు. అయితే ఎప్పుడూ అధికారికంగా భేటీల గురించి సీఎంవో కానీ.. సీఎం క్యాంప్ ఆఫీసు వర్గాలు కానీ ప్రకటన చేయలేదు. ఓ సారి తన కుటుంబంలో శుభకార్యానికి ఆహ్వానించేందుకు వచ్చారని అనధికారికంగా చెప్పారు. ఇప్పుడు అలాంటి ఆహ్వానం కోసం వచ్చి ఉంటారని అంటున్నారు.ఏపీలో కృష్ణపట్నం, గంగవరం పోర్టులతో పాటు పలు ప్రాజెక్టుల్ని అదానీ గ్రూప్ నిర్వహిస్తోంది. అలాగే వైజాగ్ లో మెగా డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు కూడా అదానీ గ్రూప్ కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అలాగే వైజాగ్ లో ఈ ఏడాది నిర్వహించిన పెట్టుబడుదల సదస్సు కూడా హాజరైన అదానీ గ్రూప్ ప్రతినిధులు పలు ప్రతిపాదనలు ఇచ్చారు.

వీటిపై చర్చించి ఖరారు చేసేందుకు గౌతం అదానీ ఇవాళ సీఎం జగన్ తో భేటీ అవుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పోర్టులతో పాటు పవర్ ప్లాంట్లు, అదానీ విల్మార్ వంటనూనెల పరిశ్రమలు అదానీకి ఉన్నాయి. అలాగే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నేపథ్యంలో అదానీ గ్రూప్ దీన్ని సొంతం చేసుకుంటుందని కూడా వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో గౌతం అదానీ సీఎం జగన్ తో ఏం చర్చించబోతున్నారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే ఏపీలో పలు రంగాల్లో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్న అదానీ గ్రూపుకు వైసీపీ సర్కార్ సహకారం అందించేందుకు సిద్ధంగానే ఉంది. దీంతో జగన్-అదానీ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికలకు ముందు అదానీ గ్రూప్ నుంచి ఏపీకి శుభవార్త అందించే అది కచ్చితంగా వైసీపీ ప్రభుత్వానికి గుడ్ న్యూస్ కాబోతోంది. కాబట్టి నిన్నటి చర్చల్లో గతంలో అంగీకరించిన ప్రతిపాదనలతో పాటు కొత్త ప్రాజెక్టులపైనా చర్చించబోతున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఈ చర్చల తర్వాత దీనిపై అధికారికంగా స్పందించాల్సి ఉంది.

# షెడ్యూల్ రాక ముందే కొత్త పథకాలు

1భాగంగానే కేబినెట్ భేటీ జరగబోతోందని తెలుస్తోంది.

### అదిరిపోయే స్కీముల్ని రెడీ చేస్తున్నారంటన్న బీఆర్ఎస్ నేతలు

ఎన్నికల షెడ్యూల్ వచ్చే గడువు దగ్గర పడుతూండటంతో అధికార బీఆర్ఎస్ అందుకనుగుణంగా స్పీడు పెంచుతోంది. ఎలక్షన్ తాయిలాల్లో భాగంగా సీఎం కేసీఆర్ ఓటర్లకు మరిన్ని హామీలివ్వనున్నారు. ఈ హామీలు, తాయిలాలపై చర్చించేందుకోసం ఈనెల 29న రాష్ట్ర మంత్రివర్గం ప్రత్యేకంగా భేటీ కానుంది. ప్రస్తుత సర్కారుకు దాదాపు ఇదే ఆఖరి క్యాబినెట్ కానుంది. ప్రతిపక్ష కాంగ్రెస్ ఇటీవల ఆరు గ్యారెంటీలను ప్రకటించింది. వీటిపై విస్తృత ప్రచాతరం చేస్తున్నారు. వాటికి ధీటుగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను రూపొందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. గత ఎన్నికల్లో పింఛన్‌దారులు, రైతులు గెలిపించారు. ఈసారి కూడా వారే తమ పార్టీని ఆదుకుంటారని కేసీఆర్ భావిస్తున్నారు. అందువల్ల ఆసరా పింఛన్ల పెంపు, రైతు బంధు కింద ఇచ్చే ఆర్థిక సాయం పెంపు తదితరాంశాలను ఎన్నికల ప్రణాళికలో ఆయన చేర్చనున్నట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

### ఎమ్మెల్సీలుగా మళ్లీ వారి పేర్లే సిఫారసు

నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్సీలుగా గతంలో మంత్రివర్గం సిఫారసు చేసిన దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ పేర్లను గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందర రాజన్ తిరస్కరించారు. అయితే కేసీఆర్ మాత్రం వారి అభ్యర్థిత్వాల విషయంలో వెనక్కి తగ్గకూడదని అనుకుంటున్నారు. మరోసారి క్యాబినెట్ వారి పేర్లను ఆమోదించి, గవర్నర్‌కు తిరిగి సిఫారసు చేయాలని అనుకుంటున్నారు.వీరిద్దరిపై ఎలాంటి కేసులు లేవు. రాజకీయ నేతలు అయి ఉండవచ్చు కానీ దాసోజు శ్రవణ్ ప్రొఫెసర్ అని, కుర్రా సత్యనారాయణ కార్మిక వర్గాల నేత అని చెబుతున్నారు. వారిద్దరూ గవర్నర్ కోటాలో అర్హత ఉందని చెబుతున్నారు. ఏదైనా ఫైల్ గవర్నర్ తిరస్కరించినప్పుడు అదే ఫైల్ నుంచి రెండో సారి పంపితే ఖచ్చితంగా ఆమోదించాల్సి ఉంటుందని చెబుతున్నారు. గవర్నర్‌కు అంతకు మించి అధికారాలు ఉండవని టీఆర్ఎస్ నేతలు కూడా భావిస్తున్నారు.

### ఉద్యోగులకు వరాలు - మరికొన్ని వర్గాలకూ తాయిలాలు

ఉద్యోగుల డీఏ పెంపు, వారికి సంబంధించిన ఇతర ప్రధానాంశాలు ఎన్నికల ప్రణాళికలో ఉండబోతున్నాయి. 2018లో ముందస్తు ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ 'నిరుద్యోగ భృతి'ని ఇస్తామంటూ ప్రకటించింది. కానీ అమలు చేయలేదు. అందుకే రాష్ట్రంలోని నిరుద్యోగుల కోసం ఏదైనా ఒక పథకాన్ని ప్రవేశపెట్టే అవకాశముంది. దళిత బంధు, బీసీ, మైనారిటీ బంధు పథకాలు తమకు రాజకీయంగా లబ్ధి చేకూరుస్తాయని భావిస్తున్న సీఎం కేసీఆర్ వాటి తరహాలోనే మహిళా బంధు పథకానికి రూపకల్పన చేయబోతున్నారని అధికార పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వీటన్నింటిపై మంత్రివర్గంలో చర్చించనున్నట్లుగా తెలుస్తోంది.

# తెలంగాణ ఎన్నికల కోసం 26 మందితో కేంద్ర కమిటీ

పార్టీ నేతలు ఈసారి తెలంగాణ ఎన్నికల్లో కీలక బాధ్యతలను నిర్వర్తించబోతున్నారు. కర్ణాటక ఎన్నికల సమయంలో బీజేపీ ఎన్నికల ప్రచారంలో విష్ణువర్ధన్ రెడ్డి కీలకంగా వ్యవహరించారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ప్రధాని మోదీ సభలను కూడా కోఆర్డినేట్ చేశారు. దక్షిణాదిలో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా విష్ణువర్ధన్ రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగిస్తూ ఉంటారు.తెలంగాణ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడానికి ఉన్న అనువైన పరిస్థితులు ఉన్నాయని అందర్నీ సమన్వయం చేసుకోవడం, అభ్యర్థుల ఎంపిక, వారికి కావాల్సిన సహాయ సహకారాలు అందిచడం, ప్రచారం, జాతీయ నేతలు బహిరంగ సభలు నిర్వహణ , ప్రజల్లోకి వెళ్లేందుకు అవసరమైన సాయం చేయడం వంటి బాధ్యతల్ని ఈ ఎన్నికల కమిటీ నిర్వహిస్తుంది. తెలంగాణలో ఎన్నికలు ముగిసే వరకూ అంటే డిసెంబర్ మొదటి వారం వరకూ ఈ కమిటీ తెలంగాణ పూర్తి సమయం ఉండి రాష్ట్ర, కేంద్ర మంత్రులు పార్టీ జాతీయ నాయకత్వంతో కలిసి పని చేస్తుంది. బీజేపీని రానున్న తెలంగాణ ఎన్నికల్లో విజయపథంలో నడిపేందుకు ఈ కమిటీ పని చేయాలని కేంద్ర పార్టీ నుండి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చూగ్ కేంద్ర జాతీయ కార్యాలయ నుండి కమిటీ లో ఉన్న నేతలకు గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే తెలంగాణ బీజేపీ గేర్ మార్చే పనిలో ఉంది. వరుసగా అగ్రనేతలు పర్యటించబోతున్నారు.

అగ్రనేతలు తెలంగాణ బాట పడుతూ ఎప్పటికప్పుడు కాషాయ పార్టీ నేతలను సమాయత్తం చేస్తున్నారు. దీనిలో భాగంగా ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం హైదరాబాద్ లో పర్యటించారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్న అమిత్ షా నేతలతో భేటీ అయి ఎన్నికల కార్యచరణపై చర్చించారు. అంతేకాకుండా.. అధిష్టానం సూచనలను తప్పక పాటించాలని ఐకమత్యంతో ముందుకెళ్లాలని ఇకపై అగ్రనేతలంతా ఎప్పటికప్పుడు తెలంగాణలో పర్యటిస్తారని కూడా హామీనిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అక్టోబరు 1న మహబూబ్‌నగర్ వేదికగా ఎన్నికల సమరశంఖం పూరించనున్నారు. బీజేపీ శ్రేణుల్లో జోష్ నింపడంతోపాటు ఎన్నికలకు సిద్ధమయ్యేలా పలు సూచనలు చేయనున్నారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మైనంపల్లి

నుంచి మైనంపల్లి హనుమంతరావు పేరు ఉంది. అయితే తనతో పాటు, తన కుమారుడు రోహిత్ కు మెదక్ అసెంబ్లీ స్థానాన్ని కేటాయించాల్సిందేనని మైనంపల్లి పట్టుపడుతుండడమే అసలు సమస్య. అభ్యర్థుల పేర్ల ప్రకటనకు ముందు రోజే తెలంగాణ మంత్రి హరీష్ రావు పై మైనంపల్లి హనుమంతరావు సంచలన విమర్శలు చేశారు. ఇక ఆ తర్వాత నుంచి మైనంపల్లి వ్యవహారం బీఆర్ఎస్ కు పెద్ద తలనొప్పి గానే మారింది.

ఈ క్రమంలో మల్కాజ్ గిరి నియోజకవర్గం నుంచి మరో అభ్యర్థిని బీఆర్ఎస్ వెతుకుతోంది. ఇది ఇలా ఉంటే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ లోకి వెళ్లేందుకు ఈ విధంగా బీఆర్ఎస్ పై విమర్శలు చేశారనే ప్రచారం జరిగింది. తన కుమారుడికి అసెంబ్లీ టికెట్ ఇవ్వలేదన్న కారణంతో మైనంపల్లి ఇటీవల బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. మైనంపల్లి హనుమంతరావుకు మల్కాజ్గిరి అసెంబ్లీ, కొడుకుకు మెదక్ టికెట్ ఖరారు అయినట్లు పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ఇటీవల

# కాంగ్రెస్ కోసమే బతికాం.. కాంగ్రెస్ కోసమే చస్తాం

### వలస నేతలకు కాంగ్రెస్ లో చోటు లేదు

- పార్టీ బలోపేతమయ్యాక ఇంకోకరి చేతిలో పెడితే ఒప్పుకోము
- బీఆర్ ఎస్ నుండి వచ్చి సీనియర్ నేతలపైనే దండ యాత్ర చేస్తారా?
- మైనంపల్లి రోహిత్ తీరుపై కాంగ్రెస్ నేతల రుసరుస
- మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో నిర్ణయం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ గడచిన పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసమే తాము పనిచేశామని, అవసరమైతే పార్టీ కోసం ప్రాణ త్యాగాలకు సిద్ధమని మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు తీర్మానం చేశారు. ఈ మేరకు మెదక్ లో సమావేశమైన పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ, వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ గొండ స్వామి, రామాయంపేట మాజీ పట్టణ అధ్యక్షులు డాకి స్వామి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్, ముడావత్ అశోక్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నేతలు బుధవారం నాడు విలేకరులతో మాట్లాడారు. మెదక్ లో కాంగ్రెస్ పార్టీ కోసం బతికామని, దాని కోసమే చేస్తామని వారు వెల్లడించారు. గత పదిహేళ్ళుగా కాంగ్రెస్ ను నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా తయారు చేసిన ఘనత తమదేనని ప్రకటించారు. మంత్రి హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి విధానాలపై పోరాటం చేసి కాంగ్రెస్ కు ఎనలేని గౌరవం తెచ్చిపెట్టామని వారు వెల్లడించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుండి చిన్న కార్యకర్తకు టికెట్ ఇచ్చిన గెలిచే పరిస్థితికి వచ్చిందంటే అది తమ ఘనత మాత్రమేనని పేర్కొన్నారు. చీమలు పెట్టిన పుట్టలు పాములకు ఇరువైనట్లు ఈరోజు కాంగ్రెస్ పార్టీని వలస నేతల చేతిలో పెడితే ఒప్పుకోమని హెచ్చరించారు. సమయానికి వచ్చి టికెట్ అడగడం అసమంజసమని హితవుపలికారు. తాడు బొంగురం లేని నేతలు కూడా తామే అభ్యర్థులమని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియమావళిని అతిక్రమించి కాంగ్రెస్ అభ్యర్థి తానేనంటూ ఒక నేత పార్టీలో చేరకముందే ప్రకటించడం వారి అవివేకానికి నిదర్శనమని వెల్లడించారు. వలస నేతలు వెనుక సీటులోనే ఉండాలని, ముందు వరుసలో ఉంటే ఇప్పటివరకు కాంగ్రెస్ లో కొనసాగిన కార్యకర్తలను అగౌరవపరిచినట్లేనని వారు విశ్లేషించారు.

ఇంతకాలం పాటు అధికార పార్టీలో కొనసాగిన నేతలు కాంగ్రెస్ గాలి వియగానే ఇందులో వచ్చి.. ఇక్కడ టికెట్ కూడా తమదేనని ప్రకటించుకోవడం వారి ఆధిపత్య పోకడలకు నిదర్శనమని చెప్పారు. ఈ సంస్కృతి మంచిది కాదన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలపై దండయాత్ర చేసేలా నేనొచ్చేస్తున్నా.. మెదక్ కాంగ్రెస్ టికెట్ నాదే అని చెప్పుకోవడం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పంతులు బుమన్న, నాగిరెడ్డి, అక్బర్ భాయ్, అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు భరత్ గౌడ్, చిన్న శంకరంపేట్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాదూర్ నవీన్, చిన్న శంకరంపేట్ మండల్ %ఎ% సెల్ అధ్యక్షులు కడియాల మల్లేష్, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, రామాయంపేట మండల్ %ర్% సెల్ అధ్యక్షులు చందర్ నాయక్, మెదక్ మండల్ %ర్% సెల్ అధ్యక్షులు రమేష్, చిన్న శంకరంపేట్ మండల్ %ర్% సెల్ అధ్యక్షులు రవి చంద్, నర్సింలు నాయక్, డాకి నాగేందర్, సంపత్, చింటూ, సురేష్, నరేష్, శ్రవణ్, యశ్వంత్, సాయి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# భారత హరిత విప్లవ పితామహుడు స్వామి నాథన్ కన్నుమూత




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) భారతదేశంలో ఎందరో మహానుభావులు వారి వారి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ భారతావని కి సేవలు అందించారు.ఇలా ఒక్కరూ కాదు ఇద్దరు కాదు ఎంతమంది పేరు చెప్పినా తక్కువే.నిన్న భారతదేశం గర్వించదగ్గ ముద్దు బిడ్డ , ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్స్ స్వామి నాథన్ భారతమాత వడిలో తుది శ్వాస విడిచారు.1925 ఆగస్టు 7 న మద్రాసు ప్రెసిడెన్సీలోని కుంభకోణం ప్రాంతంలో ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్స్ స్వామి నాథన్ జన్మించారు.ఆయన మొదటి నుంచి దేశానికి ఎదో చేయ్యాలి అనే దృడసంకలచపంతో విద్యాభ్యాసంలో చాలా చురుకుగా ఉండేవారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశం కరువు కాటకాలతో ఎన్నో ఇబ్బందులుపడుతుంటే, స్వయంగా తన ప్రాయంలో ఎదురైనా ఆహర విషయం లో సమస్యలు, దేశం ఎదుర్కొంటున్న బాధలు వర్ణనాతీతం .దీన్ని గమనించిన ఎమ్మెస్స్ స్వామి నాథన్ భారతదేశ హరిత విప్లవంలో భాగస్వామ్యం అయ్యి గతంతిరిగి పునరావృతం కాకుండా వర్తమానం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వ్యవసాయం లో మార్పులు చేర్పులతో తన ముద్ర వేసుకున్న భారతదేశ హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్స్ స్వామి నాథన్.ఆహార వృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు విశేష కృషి చేసిన వ్యక్తి, అలాగే భారతదేశంలో వివిధ రాష్ట్రాల వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ఆయా పరిస్థితిలను బట్టి వ్యవసాయ రంగంలో నూతన వరవడి సృష్టించిన ఘనుడు స్వామి నాథన్.వ్యవసాయంలోతక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభం సమకూర్చినమేధావి స్వామి. సాంప్రదాయ వ్యవసాయ రంగం ఎలా పంటలను కాపాడేందుకు తక్కువ మోతాదులో రసాయనాలు వాడాలో అన్నదాతలకు వి క దిగుబడినిచ్చే వరి రకాలను అభివృద్ధి చేయడంలో స్వామి నాథన్ కీలక పాత్ర పోషించారు.ఇలా మూడు, నాలుగు తరాలకు అర్థమైయ్యేటట్లు వ్యవసాయ విధానాలను పరిచయం చేసిన ఘనత ఆయనకే చెల్లింది.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాదు,ఇతర రాష్ట్రాల్లో వ్యవసాయ విధానంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతేయుద్ధప్రాతిపదికన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్స్ స్వామి నాథన్ సహయ సహకారంతో కేంద్రం నివేదికలు తెప్పించుకున్న దాఖలాలు కోకొల్లలు.స్వామినాథన్ కి దేశమన్న, అందులో వ్యవసాయం,రైతులన్న ఆయనకి విడదీయరాని అనుబంధం పెనవేసుకుందిఅంటారు నిపుణులు. ముఖ్యంగా వ్యవసాయ విధానంలో రైతులకి తక్కువ పెట్టుబడితో పంట ఎక్కువగా ఉత్పత్తి జరిగేలా తెలిపే వారు.భారతదేశ హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్సస్వామి నాథన్ వయస్సు "98"సంవత్సరాలు చెన్నైలోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు.అంతగొప్ప వ్యక్తి మన మధ్యలో లేరు అన్న విషయాన్ని అన్నదాతలు, భారతీయులు జీర్ణించుకోలేక పోతున్నారు.స్వామి నాథన్ 1987లో చెన్నై లో ఎం.ఎస్స్వామి నాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ను స్థాపించారు.దాని ద్వారా ఆయన మొదటి ప్రపంచ ఆహార బహుమతిని అందుకున్నారు.అదిగాక స్వామి నాథన్ అనేక అవార్డులు అందుకోవడమే కాకుండా 1971లో రామన్ మెగసెస్ అవార్డు,1986 లోఆల్బర్ట్ ఐన్స్టిన్ వరల్డ్ సైన్స్ అవార్డు అందుకోవడం విశేషం. ఇలా భారతమాత పొత్తిల్లల్లో లెక్కలేని ఆణిముత్యాలు దాగిఉన్నాయని చెప్పకనే చెబుతున్నాయి ఇలాంటి గొప్ప వ్యక్తుల వృత్తాంతాలు.

# 'మామా మశ్చీంద్ర' 6న విడుదలకు రెడీ




సుధీర్ బాబు సినిమా 'మామా మశ్చీంద్ర' సినిమా అక్టోబర్ 6 న విడుదలకి సిద్ధం అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ గురువారం విడుదలైంది. ఇందులో సుధీర్ బాబు మూడు పాత్రలో కనపడనున్నాడు, దీనికి హర్షవర్ధన్ దర్శకుడు. ఈ సినిమాలో సుధీర్ బాబు ఒక ముసలి పాత్రలో కూడా కనపడనున్నాడు. ఈ సినిమా ట్రైలర్ విడుదల వేడుకలో సుధీర్ బాబు మాట్లాడుతూ ఇందులో మూడు పాత్రలకు తెలంగాణ, రాయలసీమ, ఉత్తరాంధ్ర యాసలు మాట్లాడారని చెప్పారు. మూడు పాత్రలకు మూడు ప్రాంతాల యాసతో డబ్బింగ్ తనే చెప్పాను అని చెప్పాడు సుధీర్ బాబు. సుధీర్ బాబు బావ, సూపర్ స్టార్ మహేష్ బాబు ఈ ట్రైలర్ ని సాంఘీక మాధ్యమంలో విడుదల చేశారు. అతనికి ఈ ట్రైలర్ నచ్చుతుందనే అనుకుంటున్నాను అని చెప్పారు.

అలాగే మహేష్ బాబు సినిమాలో ఏదైనా ఒక మంచి పాత్రలో కనిపిస్తారా అని అడిగితే, ఈ సినిమా తరువాత చేస్తాను అని చెప్పారు సుధీర్ బాబు. "నేను కొన్ని సినిమాలు చేసి అతని సినిమాలలో చేస్తే బాగుంటుంది, లేకపోతే మొదట్లోనే చేసేస్తే కష్టం తీసుకున్నట్టు ఉంటుంది," అని చెప్పారు సుధీర్ బాబు. మహేష్ బాబు సినిమాలో విలన్ పాత్ర వస్తే చేస్తారా అన్న ప్రశ్నకు, "ఎందుకండీ ఆయనతో కొట్టించుకోవడం. వద్దు" అని చెప్పారు. మేమిద్దరం ఒకరితో ఒకరు ఇష్టంగా ఉంటాం, కానీ ఇద్దరి మధ్యా ఆ విరోధం అన్నది వద్దు, అందుకే విలన్ గా వద్దు అన్నారు సుధీర్ బాబు.

## ప్రభాస్ మైనపు బొమ్మ ఏర్పాటుపై
# మండిపాటు



ఇటీవల మైసూర్‌లోని ఓ మ్యూజియంలో ప్రభాస్ మైనపు విగ్రహం ఏర్పాటు చేసిన విషయంలో నిర్మాతల్లో ఒకరైన శోభు యార్లగడ్డ మండిపడ్డ విషయం తెలిసిందే! 'బాహుబలి'లోని అమరేంద్ర బాహుబలి పాత్రకు సంబంధించిన ఈ మైనపు విగ్రహంపై శోభు ట్వీట్ చేశారు. తమ దృష్టికి తీసుకురాకుండా ఎలాంటి అనుమతి తీసుకోకుండా ఏర్పాటు చేశారని, దానిని తొలగించేలా చర్యలు తీసుకుంటామని ట్వీట్‌లో ఆయన పేర్కొన్నారు. అంతే కాదు ఆ విగ్రహం అసలు ప్రభాస్‌ను పోలి లేదని అభిమానులు మండిపడిన సంగతి తెలిసిందే! నెట్టింట ఈ విషయం విపరీతంగా ట్రోల్ అవుతోంది. దీనిపై సదరు మ్యూజియమ్ నిర్వాహకులు స్పందించారు. "ఎవరి మనోభావాలు దెబ్బ తీయాలని ఆ విగ్రహం పెట్టలేదు. మ్యూజియంలోని ప్రభాస్ విగ్రహంపై చిత్ర నిర్మాత నుంచి కొన్ని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. అందుకే దీన్ని తొలగించాలని నిర్ణయించుకున్నాం" అని తెలిపారు. దీంతో నెట్టింట వస్తున్న ట్రోల్స్‌కు బ్రేక్ పడింది. 'బాహుబలి'లో ప్రభాస్ నటనకుగానూ ఆయన మైనపు విగ్రహాన్ని అధికారికంగా మేడం టుస్సాడ్స్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రభాస్ వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'సలార్' చిత్రం డిసెంబర్ 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'కల్కి 2898 ఏడీ', 'స్పిరిట్'లతో పాటు మారుతితో ఓ మూవీ చేస్తున్నారు.

# ఈసారి సంక్రాంతికి సినిమాల పండుగ

## - విజయదేవరకొండ కూడా బరిలో..



సినిమా ప్రేక్షకులకు రానున్న సంక్రాంతి పండగ చాలా ఆసక్తికరంగా వుండబోతోంది. మహేష్ బాబు, నాగార్జున, రవితేజ ఇలా చాలామంది సినిమాలతో పాటు విజయ్ దేవరకొండ, పరశురామ్ కాంబినేషన్ సినిమా కూడా పోటీలో వుంది. రానున్న సంక్రాంతి పండగ సినిమా ప్రియులందరికీ కనువిందు కాబోతోంది. ఎందుకంటే ఇప్పటికే మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస కాంబినేషన్ లో వస్తున్న 'గుంటూరు కారం' సంక్రాంతికి విడుదలవుతుంది అని చెప్పారు. అలాగే నాగార్జున నటిస్తున్న 'నా సామి రంగా' కూడా సంక్రాంతికి విడులా అని ముందే చెప్పేసారు. అలాగే రమేష్ వర్మ దర్శకత్వం వహిస్తున్న ఫాంటసీ సినిమా 'హనుమాన్' కూడా సంక్రాంతికె విడుదల అని చెప్పారు. రవి తేజ సినిమా 'ఈగిల్' కూడా సంక్రాంతి బరిలో వుంది అని వార్త. ఇలా ఇన్ని సినిమాలు సంక్రాంతి బరిలో ఉంటే, ఇప్పు డు విజయ్ దేవరకొండ సినిమా కూడా సంక్రాంతి బరిలోకి వస్తోందని ఆ సినిమా నిర్మాత దిల్ రాజు అధికారికంగా ఈరోజు ప్రకటించారు. దీనికి పరశురామ్ దర్శకుడు కాగా, ఇందులో మృణాల్ ఠాకూర్ కథానాయకురాలిగా చేస్తోంది. ఈ సందర్భంగా ఈరోజు ఒక అధికార ప్రకటన విడుదల చేస్తూ ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది అని, వీడీ 13గా ఎంఆ13 పిలుస్తున్న ఈ సినిమా నుంచి నిర్మాతలు ఆ సినిమా షూటింగ్ ప్రోగ్రెస్ ను ఇవాళ వెల్లడించారు. ఈ సినిమా 50 శాతం షూటింగ్ పూర్తి చేసుకుందని అలాగే రానున్న సంక్రాంతి పండుగకు గ్రాండ్ గా రిలీజ్ చేయబోతున్నారు. 'గీత గోవిందం' వంటి సూపర్ హిట్ తర్వాత విజయ్ దేవరకొండ, దర్శకుడు పరశురామ్ కాంబినేషన్ లో వస్తున్న ఈ సినిమా మీద భారీ అంచనాలు ఉన్నాయి. త్వరలోనే ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ ను విడుదల చేస్తున్నామని మేకర్స్ చెప్పారు

# ప్రేక్షకులకు మెప్పించిన స్కంద

రామ్ పోతినేని , బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన సినిమా 'స్కంద' గురువారం విడుదలైంది. ఇందులో శ్రీలీల , సాయి మంజ్రేకం ఇద్దరు కథానాయకురాలుగా చేశారు, చిట్టూరి శ్రీనివాస్ నిర్మాత. ఇది ఒక యాక్షన్ సినిమా, ఇందులో కథ ప్రకారం, కథానాయకుడు రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఢీ కొంటాడు. శ్రీకాంత్ , శరత్ లోహితాశ్వ , అజయ్ పుర్కర్, ప్రిన్స్, కాలకేయ ప్రభాకర్ ఇలా చాలామంది నటులు ఇందులో వున్నారు. రామ్ పోతినేని మొదటి సారిగా బోయపాటి శ్రీను తో కలిసి చేసిన సినిమా ఈ 'స్కంద'. ఈ సినిమా కోసం రామ్ పోతినేని చాలా కిలోలు బరువు పెరిగాడు కూడా. బోయపాటి సినిమాలో ఎటువంటి యాక్షన్ ఉంటుందని అనుకొని వస్తారో, ఇంకా ఎక్కువగా ఉంటాయి ఇందులో యాక్షన్ సన్నివేశాలు అలాగే రామ్ మంచి డాన్సర్ కూడా, ఇందులో యాక్షన్‌తోపాటు, డాన్సులు కూడా బాగా చేసి చూపించాడు. దగ్గుబాటి రాజా చాలా కాలం తరువాత మళ్ళీ ఇలా 'స్కంద' తెలుగు సినిమాలో కనపడతాడు. అతను రామ్ కి తండ్రిగా నటించాడు, అలాగే సీనియర్ నటి గౌతమి కూడా వుంది. ఇదిలా ఉంటే, ఈ సినిమాకి సీక్వెల్ కూడా వస్తుంది అని బోయపాటి ఈ సినిమా చివర్లో చెప్పాడు. సినిమా అంతా అయిపోయాక, బోయాపాటి ఒక ఆసక్తికరమైన పాత్రని చివర్లో తెప్పించి ఈ సినిమాకి సీక్వెల్ ఉంటుంది, 'స్కంద 2' వస్తుంది అని చెప్పాడు. అందుకని ఈ సినిమాకి సీక్వెల్ వుంది, అయితే అది ఎప్పుడు అందులో ఎవరు అనేది ఇంకా వివరాలు తెలియాల్సి వుంది.







# ఏజెంట్ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ పై "స్టే"

అఖిల్ అక్కినేని, సాక్షి వైద్య జంటగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన ఏజెంట్ సినిమా ఈ ఏడాది ఏప్రిల్ 23 న రిలీజ్ అయి భారీ పరాజయాన్ని అందుకుంది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ లాంటి హిట్ తరువాత పాన్ ఇండియా సినిమాగా ఏజెంట్ ను మొదలుపెట్టగా అఖిల్ కష్టపడి బాడీ పెంచాడు. సినిమా మొదలుపెట్టినప్పటినుంచి ఎన్నో వాయిదాల తరువాత ఏప్రిల్ లో రిలీజ్ అయ్యింది. అయితే సినిమా ఓటీటీ రిలీజ్ కోసం ఎదురుచూస్తున్నా అది కూడా వాయిదాల మీద వాయిదాలు పడుతూనే వస్తుంది. అనుకోని విధంగా ఈ సినిమా ఓటీటీ డేట్ ను అనౌన్స్ చేశారు. ఏజెంట్ డిజిటల్ హక్కులు సోనీ లివ్ సొంతం చేసుకున్న క్రమంలో సెప్టెంబర్ 29 నుంచి సోనీలివ్ లో ఏజెంట్ స్ట్రీమింగ్ కానుందని అనౌన్స్ చేశారు. అయితే వైజాగ్ కు చెందిన పంపిణీదారుడు బత్తుల సత్యనారాయణ (వైజాగ్ సతీష్,) ఈ సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కుల విషయంలో అన్యాయం జరిగిందని, నిర్మాత అనిల్ సుంకర తనని మోసం చేశారని పేర్కొంటూ న్యాయం కోరుతూ హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ వేశారు. ఆయన వాదనలు విన్న తర్వాత ఈ నెల 29 న ఏజెంట్ చిత్రం ఓటిటి లో స్ట్రీమింగ్ కాకుండా కోర్టు స్టే (యధాతథస్థితి) ఇచ్చిందని అడ్వకేట్ కేశాపురం సుధాకర్ తెలిపారు. దీంతో అభిమానులకు మరోసారి ఈ సినిమా రిలీజ్ విషయంలో షాక్ తగిలిందని చెప్పొచ్చు.

# స్టార్ హీరోకు తల్లిగా నటించనున్న ప్రియమణి



ఒకానొక సమయంలో వరుసగా లు చేస్తూ హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ప్రియమణి. యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన యమదొంగ ఈ అమ్మడికి టర్నింగ్ పాయింట్ అని చెప్పులి. దర్శక ధీరుడు రాజమౌళి డైరెక్షన్ లో ఎన్టీఆర్ హీరోగా నటించిన ఈ మంచి విజయాన్ని అందుకుంది. దాంతో ప్రియమణికి వరస ఆఫర్స్ క్యూ కట్టాయి. ఒకానొక సమయంలో వరుసగా లు చేస్తూ హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ప్రియమణి. యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన యమదొంగ ఈ అమ్మడికి టర్నింగ్ పాయింట్ అని చెప్పులి. దర్శక ధీరుడు రాజమౌళి డైరెక్షన్ లో ఎన్టీఆర్ హీరోగా నటించిన ఈ మంచి విజయాన్ని అందుకుంది.

దాంతో ప్రియమణికి వరస ఆఫర్స్ క్యూ కట్టాయి. తెలుగుతో పాటు తమిళ్, కన్నడ భాషల్లోనూ లు చేసింది ప్రియమణి. అయితే రానురాను ఈ చిన్నదానికి అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. దాంతో ఇప్పుడు అడపాదడపా లు చేస్తోంది. రీసెంట్ గా వెంకటేష్ నటించిన నారప్ప లో నటించింది. అలాగే తాజాగా వచ్చిన షారుఖ్ ఖాన్ జవాన్ లో కీలక పాత్రలో కనిపించింది ప్రియమణి. ఇదిలా ఉంటే ఇప్పుడు ప్రియమణి కి సంబంధించిన ఓ వార్త ఫిలిం సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ఓ స్టార్ హీరోకు ప్రియమణి తల్లిగా నటించనుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ హీరో మరెవరో కాదు తనతో కలిసి నటించిన ఎన్టీఆర్. ఎన్టీఆర్ కు ప్రియమణి తల్లిగా నటిస్తున్నారంటూ చక్కర్లు కొడుతున్నాయి. దేవర లో ప్రియమణి తారకు కు తల్లిగా కనిపించనున్నారని టాక్ వినిపిస్తుంది.

# నాచారంలో స్మశాన వాటిక

# స్థలం కబ్జా



## స్థానిక నేత కనుసైగల్లో కబ్జా

**- స్మశాన వాటిక కబ్జా జరిగిన పట్టించుకోని ఎమ్మార్వో, మున్సిపల్ అధికారులు**
**- సమాధులు తొలగించి కబ్జా చేయడం విడ్డురంగా ఉంది: స్థానికులు**

**నాచారం (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గం లో కబ్జారాయుళ్లకు అడ్డు అదుపు లేకుండా పోయింది. స్థానిక ప్రజాప్రతినిధుల అండదండతో ఎక్కడపడితే అక్కడ స్థలాలు కబ్జా చేయడం పరిపాటిగా మారింది చివరికి స్మశాన వాటికను కూడా వదలకుండా కబ్జా చేస్తున్నారు కబ్జారాయుళ్లకు అధికారులు సహకారం పుష్కలంగా ఉండడం అనేక అనుమానాలకు తావిస్తోంది. నాచారం హనుమాన్ నగర్ లో స్మశాన స్థలాన్ని సైతం వదలని భూ బకాసురులు గతంలో ఉన్నటువంటి టిడిపి ప్రభుత్వంలో తూళ్ల దేవేందర్ గౌడ్ హోం మినిస్టర్ గా ఉన్నప్పుడు నాచారం హనుమాన్ నగర్ లో ఉండే నాయి బ్రాహ్మణ సోదరుల కోసం 300 గజాల స్మశాన స్థలాన్ని కేటాయించడం జరిగింది. అట్టి స్థలాన్ని పై కొంతమంది దుర్మార్గుల కన్ను పడింది మనిషి చచ్చిపోతే ప్రశాంతంగా ఉండవలసినటు వంటి స్థలం స్మశానస్థలం అలాంటి స్మశాన స్థలాన్ని సైతం కబ్జా చేశారు కొంతమంది కబ్జారాయుళ్లు అందులో నాలుగైదు సమాధులు ఉండంగా మరి దాన్ని లెవెల్ చేసి అట్టి స్థలాన్ని కబ్జా చేసి దర్జాగా నన్ను ఎవ్వడు ఏమి చేయలేడు అనే విధంగా ఇంటి నిర్మాణం చేశారు. ఇంత జరుగుతున్న ఎమ్మార్వో గాని కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు కానీ ఇంతవరకు ఇక్కడ కన్నెత్తి చూడకపోవడం అనేది పలు అనుమానాలకు తావిస్తున్నది. ప్రభుత్వ ఆస్తులను సంపదను కాపాడవలసినటు వంటి అధికారులు నాయకులే ఇవ్వాల కబ్జాదారుల చేతుల్లోకి పెడుతున్నటువంటి వైనం మనకు నాచారం హనుమాన్ నగర్ లో కనబడుతున్నది. ఎవరైనా సరే మామూలుగా స్థలం కబ్జా చేయడం సహజమే కానీ ఓ దుర్మార్గుడు ఏకంగా స్మశాన స్థలాన్ని కబ్జా చేశాడంటే అది కూడా సమాధులను తొలగించి ఇది మామూలు విషయం కాదు అసలు ప్రభుత్వ విభాగాలు పనిచేస్తున్నాయా.? అధికారులు డ్యూటీ చేస్తున్నారా.? అన్న సందేహం కలుగుతోందని ప్రజలు వాపోతున్నారు. నాచారంలో ఇన్ని కబ్జాలు రెవెన్యూ అధికారులు అలాగే టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లో ఇవన్నీ జరుగుతున్నాయని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడవలసినటువంటి అధికారులే కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ నాచారంలో జరిగే అన్ని కబ్జాలపైన విచారణ జరిపి ఇట్టి స్థలాన్ని కాపాడవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు. ఈ స్మశాన స్థలాన్ని కబ్జా చేసిన భూ బకాసురుని పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. ఈ స్మశాన వాటిక కబ్జాకు కర్త కర్మ క్రియ ఇక్కడ స్థానికంగా ఉన్నటువంటి ఒక పార్టీకి చెందిన నాయకుడని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో

# వైద్య విప్లవం

**- ప్రతి జిల్లాకో మెడికల్ కళాశాల శుభపరిణామం**
**- ములుగులో మెడికల్ కాలేజీ కోసం**
**శంకుస్థాపన చేసుకోవడం సంతోషం : మంత్రి హరీశ్‌రావు**



**ములుగు (ప్రశ్న న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో వైద్య విప్లవం సృష్టించింది ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ములుగు జిల్లాలో మెడికల్ కాలేజీ, డిగ్రీ కాలేజ్, 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్‌తో కలిసి మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు ప్రసంగించారు. ములుగులో మెడికల్ కాలేజీ కోసం శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ములుగు జడ్పీ చైర్మన్ జగదీశ్ బతికి ఉంటే మెడికల్ కాలేజీ రావడం చూసి సంతోష పడేవారని మంత్రి పేర్కొన్నారు. కేసీఆర్ లేకుంటే ములుగు జిల్లా అయ్యేదా..? మెడికల్ కాలేజీ వచ్చేదా..? అని అడిగారు. కేసీఆర్ వల్లే కొత్త జిల్లా, కొత్త మెడికల్ కాలేజీ సాధ్యమైందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం అమలుకు స్ఫూర్తి ఈ ములుగు జిల్లానే అని హరీశ్‌రావు గుర్తు చేశారు. గుత్తూరు తండాలో 12 ఇండ్లు కాలిపోయాయి. బిడ్డకు పెళ్లి చేయలేని పరిస్థితిలో ఆ తండ్రి ఉంటే, ఆ పరిస్థితి చూసి కేసీఆర్ చలించి పోయారు. ఆ పెళ్లికి అండగా నిలబడి కేసీఆర్ ఆర్థిక సాయం చేశారు. రాష్ట్రం ఏర్పడ్డాక అదే స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి ప్రారంభించారు. కులం లేదు.. మతం లేదు.. పార్టీ లేదు.. 12 లక్షల మంది అర్హులకు, రూ. 11 వేల కోట్లు ఇచ్చామని తెలిపారు. పోడు భూముల విషయంలో 4 లక్షల 6 వేల ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చామని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ములుగు జిల్లాలోనే 14 వేల ఎకరాలకు పట్టాలు ఇచ్చామని చెప్పారు. అతి ఎక్కువ పోడు పట్టాలు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. రైతు బంధు, రైతు బీమా, రుణ మాఫీ ఇలా రైతులకు ఎన్నో చేశారు. ఉన్న కేసులు ఎత్తివేశారు. నాడు ఎన్‌కౌంటర్లు, రైతు చావులు, ఎరువుల కొరత, కరెంట్ కొరత ఉండేది. కేసీఆర్ నాయకత్వంలో ఈ ప్రాంతం అభివృద్ధి చెందింది. నేడు ఇంటింటికీ తెలంగాణ ప్రభుత్వం పథకాలు చేరువ అయ్యాయని హరీశ్‌రావు తెలిపారు. అతి ఎక్కువ ప్రభుత్వ డెలివరీలు ఉన్న రెండో జిల్లాగా ములుగు నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. మొదటిది నారాయణ్ ఖేడ్ అని తెలిపారు. 83 శాతం డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరగటం సంతోషం. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వరద సమయంలో ఏటూరు నాగారంలో డయాలసిస్ సెంటర్ పెట్టామని చెప్పారు. నాడు ములుగులో డాక్టర్ ఉండటం గొప్ప, నేడు డాక్టర్లను తయారు చేసే మెడికల్ కాలేజీ ఇచ్చింది కేసీఆర్ అని పేర్కొన్నారు. ములుగు దవాఖానలో దాదాపు వంద మంది వైద్యులు ఉంటారని తెలిపారు. ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం వల్ల.. నీట్‌లో 2లక్షల ర్యాంకు వచ్చినా ఎంబీబీఎస్ సీటు వచ్చిందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ జోష్ కార్యకర్తలు బెహొష్

**- ఎవరికి వారే యమునా తీరే -కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అయోమయం - శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ గట్టెక్కేనా.?**

**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ లో నగర శివారు తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ పార్టీలో నూతనోత్సాహం కనిపిస్తోంది. సభకు రాష్ట్రం నాలుమూలాల నుంచి పెద్ద సంఖ్యలో జనాలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా తమ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు పథకాలను ప్రకటించారు. ఈ పథకాలపై క్షేత్రస్థాయిలో విస్తృత చర్చ జరుగుతోంది. మహాలక్ష్మీ పథకం కింద మహిళాలకు ప్రతి నెల రూ.2500 ఇస్తామని ప్రకటించింది. సిలిండర్ రూ. 500 లకే అందిస్తామని, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించింది. ఈ పథకం మహిళాలను ఆకర్శిస్తోంది. ఒంటరి మహిళలకు, వితంతువులకు, వృద్దులకు ప్రస్తుతం ఆసరా ఫించన్ రూ.2016 అందుతొంది. కాంగ్రెస్ పార్టీ అందరికి రూ.2500 ప్రకటించింది. సిలిండర్ ధర ప్రస్తుతం తొమ్మిది వందల యాభై ఉండగా, రూ. 500 లకే ఇస్తే పేదలకు ఎంతో ఉపశమనం కల్గుతుంది. కర్నాటకలో అమలు చేస్తున్న ఉచిత బస్సు కూడా మహిళలను ఆకర్శిస్తోంది. రైతు భరోసా కింద ప్రతి ఏట రైతులకు, కౌలు రైతులకు రూ. 15 వేలు, కూలీలకు రూ. 12 వేలు వరి ధాన్యంకు రూ. 500 కలిపి బోనసు ఇస్తామని ప్రకటించింది. ప్రస్తుతం పట్టదారులకు మాత్రమే బిఆర్ఎస్ ప్రభుత్వం ఎకరం 10 వేలు అంద చేస్తోంది. కొత్తగా కౌలు రైతులకు, రైతు కూలీలకు ప్రయోజనం కలిగెలా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. గృహాజ్యోతి కింద ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు నిర్మించుకోవడానికి రూ. ఐదు లక్షలు, యువ వికాసం కింద విద్యార్థులకు ఐదు లక్షలు, చేయూత పథకం కింద పెన్షన్ రూ.4000 ఇస్తామని ప్రకటించింది. ఈ పథకాలు అన్నీ వర్గాలను ఆకర్శింప చేస్తున్నాయి. ప్రజల నుంచి వస్తున్న ఆధరణను కాంగ్రెస్ పార్టీ ఏ మేరకు సద్వినియోగం చేసుకుంటుందనేదే సందేహంగా మారింది. విజయభేరికి వచ్చిన జనాన్ని చూసి అధికారంలోకి వచ్చినట్లు భావిస్తే భ్రమే అవుతుంది. నియోజక వర్గాలలో పట్టున్న వారికే టిక్కెట్ ఇవ్వడంతో పాటు ఓట్లు చీలిపోకుండా వ్యూహాత్మాకంగా వ్యవహరిస్తేనే విజయం సాధించే అవకాశం ఉంది.

### టికెట్లకు తీవ్రమైన పోటీ..

కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించిన తరువాత తెలంగాణాలో అనూహ్యంగా బలం పుంజుకుంది. బీజేపీ అవకాశాన్ని జారవిడుచుకోవడంతో కాంగ్రెస్ కు కలిసి వచ్చింది. అప్పటి నుంచి వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కాంగ్రెస్ లో చేరారు. దీంతో టికెట్ల కోసం పోటీ పెరిగింది. క్షేత్ర స్థాయిలో ఆశవాహులపై సర్వే నిర్వహించారు. నియోజక వర్గానికి ముగ్గురిని ఎంపిక చేసి అందులో నుంచి ఒకరి అభ్యర్థిత్వం ఖరారు చేయనున్నారు. ప్రస్తుతం స్క్రీనింగ్ కమిటీ పేర్లను పరిశీలిస్తోంది. కాంగ్రెస్ లో గ్రూపులు, స్వేచ్ఛ ఎక్కువ. ఎవరికి వారు తమ అనుచరులకు టికెట్ కోసం పట్టుబడితే అసలుకే మోసం వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఇద్దరు యువ నాయకులతో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు టి పి సి సి కార్యదర్శి జేరిపేటి జైపాల్ తీవ్ర పోటీ పడుతున్నారు. దివంగత నేత పి.జనార్ధన్ రెడ్డి( పీజేఆర్) అనుచరుడుగా సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని







పార్టీ విధేయుడిగా ఉంటూ వచ్చారు. టికెట్ కోసం తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించమని అధిష్టానానికి ఇదివరకే ఆయన అప్లికేషన్ సైతం సమర్పించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వడ్డెర సామాజిక వర్గానికి చెందిన జరిపేటి జైపాల్ పార్టీ అధిష్టానం తన పేరును ప్రకటిస్తుందని ఆశతో ఉన్నారు. రాష్ట్రంలో ఈ సామాజిక వర్గం నుంచి తాను ఒక్కడే పోటీలో ఉన్నందున కచ్చితంగా టికెట్ నాకే వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న మాజీ బిజెపి యువనేత మారబోయిన రఘునాథ్ యాదవ్ సైతం టికెట్ ఆశిస్తున్నారు. పెద్ద జిహెచ్ఎంసి ఎన్నికల్లో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ గా పోటీ చేశారు. ఆ తర్వాత జరిగిన రాజకీయ సమీకరణల కారణంగా కాంగ్రెస్ పార్టీలో చేరి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. పోటీలో తాను ఉన్నానని యూత్ కెన్ లీడ్, రఘునాథ్ యాదవ్ ట్రస్టు ద్వారా అనేక సామాజిక సేవలు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్నారు. ముఖ్యంగా స్థానికంగా ఉన్న యువతలో ఒక ప్రత్యేకమైన గుర్తింపును రఘునాథ్ యాదవ్ సొంతం చేసుకున్నారు. వీరితోపాటు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అనుచరుడు టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యనారాయణ రావు హోర్డింగ్లు, కటౌట్లు, బ్యానర్లతో నిత్యం సోషల్ మీడియాలో ఉంటూ శేరిలింగంపల్లి రేసులో తానున్నానంటూ హడావిడి చేస్తున్నారు. అయితే ఇక్కడ ముగ్గురితో పాటు ఓ బలమైన సామాజిక వర్గం నేతగా నియోజకవర్గంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు, క్లీన్ ఇమేజ్ ఉన్న బీసీ నాయకుడు ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ సైతం కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో కూడా చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అన్నీ కలిసి వస్తే కండువా మార్చేందుకు సైతం సిద్ధంగా ఉన్నట్లు టాక్. ఈ చతుర్ముఖ పోటీలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బీసీలకు అవకాశం కల్పిస్తుందా లేక మరో సామాజిక వర్గానికి కేటాయిస్తుందా అనేది వేచి చూడాల్సిందే. నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అధిష్టానం ఎవరికి అభయహస్తం ఇస్తుందో, ఎవరికి హ్యాండ్ ఇస్తుందోనని, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తలలు పట్టుకొని పరేషాన్ అవుతున్నారు.

### బీఎస్పీ-వామపక్షాలతో కలిస్తేనే..

పదేళ్ల పాటు అధికారంలో ఉండి అన్ని రకాలుగా బలంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీని ఒంటరిగి పోటీ చేసి ఓడించగల సత్తా కాంగ్రెస్ పార్టీకి లేదు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు పోటీలో ఉండనున్నారు. త్రికోణ పోటీలో బీఆర్ఎస్ పార్టీకి కొంత మేలు జరిగే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితులలో ఓట్లు చీలి పోకుండా వ్యూహంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. మునుగోడు ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం వామపక్షాల మద్దతు కోరి విజయం సాధించారు. ప్రస్తుతం వామపక్షాలు బీఆర్ఎస్ కు దూరమయ్యారు. వామపక్షాలను, బీఎస్ పీని తక్కువ అంచనా వేయడానికి వీలులేదు. ప్రతి నియోజక వర్గంలో ఓటు బ్యాంక్ ఉంది. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కు ప్రతి నియోజక వర్గంలో ప్రజలతో సంబంధాలు ఉన్నాయి. వామ పక్షాలు, బీఎస్పీ తో అవగహన చేసుకుంటెనే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలి పోకుండా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ అవకాశాలను ఏ మేరకు సద్వినియోగం చేసుకుంటుందో వేచి చూడాల్సిందే.

## గణేశున్ని ఇంట్లోనే నిమజ్జనం చేసిన సిపి ఆనంద్



**నల్లగొండ (ప్రశ్న న్యూస్):** గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. వివిధ ప్రాంతాల్లో నేడు గణేశ్ నిమజ్జనం కొనసాగుతోంది. 11 రోజులుగా ప్రత్యేక పూజలందుకున్న గణనాథులను ఆయా ప్రాంతాల్లో భక్తులు నిమజ్జనం చేస్తున్నారు. ఇందులో భాగంగానే హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తన ఇంట్లోనే గణేశుడి నిమజ్జనం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. కాగా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా చాలా మంది మట్టివినాయకులను పూజిస్తున్న విషయం తెలిసిందే. ఇక పూజల అనంతరం ఆ వినాయకులను ఎంతో ఈజీగా ఇంట్లోనే నిమజ్జనం చేసేస్తున్నారు. ఓ కుండలో వినాయకుడిని ఉంచి నిండా నీళ్లు పోస్తారు. ఆ నీటికి మట్టి వినాయకుడు కరిగిపోతాడు. ఆ తర్వాత ఆ మట్టిని బైట పడేయకుండా ఓ మొక్కను పెంచుతారు. సీవీ ఆనంద్ కూడా ఇలా నిమజ్జనం చేసిన తర్వాత ఆ కుండలో మొక్క నాటినట్లు వెల్లడించారు.

## లాషియల్ విజయ్ ఏర్పాటుచేసిన గణపతిని దర్శించిన మేయర్ దంపతులు



**తార్నాక (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ నియోజకవర్గంలోని తార్నాక డివిజన్ నందు ఆదం హెవెన్ స్ట్రీట్ 10 లో విజయ్ లాషియల్ ఏర్పాటు చేసిన గణేష్ మండపంకి డిప్యూటీ మేయర్ దంపతులు మోతే శ్రీలత శోభన్ రెడ్డి దర్శనం ప్రత్యేక పూజలు చేసినారు. ఈ సందర్భంగా మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ 11 రోజులు ఉదయం, సాయంత్రం నిత్య అన్నదానాన్ని విజయ్ లాషియల్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ప్రతిరోజు రెండు పూటలా అన్నదాన కార్యక్రమం విజయ్ ని అభినందించారు. లాషియల్ విజయ్ ని ఎంతో సేవాభావం కల వ్యక్తి అని ఆయన కుటుంబాన్ని గణేశుడు చల్లగా చూడాలని మేయర్ దంపతులు కోరారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588